అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :167 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 19 - డిసెంబర్ - 2025

## చంద్రబాబును దార్శనిక నేతగా అభివర్ణించిన ఏపీ డిప్యూటీ సీఎం



చంద్రబాబుకు ప్రతిష్టాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం

ది ఎకనామిక్ టైమ్స్ అవార్డుపై అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్

సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక అవార్డు... అభినందించిన పవన్ కల్యాణ్

ఆయన కృషితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యమన్న పవన్

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు మిగతా..2లో

## పల్లెపోరులో కాంగ్రెస్ జోరు - మూడు విడతలోనూ 2,246 స్థానాల్లో విజయం



మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

అత్యధిక స్థానాల్లో ముందంజలో ఉన్న కాంగ్రెస్

హైదరాబాద్: : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో దాదాపు 56 % స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 2,246 స్థానాల్లో విజయం : బుధవారం మొత్తం 4,159 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,246 స్థానాలను గెలిచారు. బీఆర్?ఎస్? 1,163, బీజేపీ 246, ఇతరులు 491 స్థానాల్లో విజయం సాధించారు. వీరిలో సీపీఐ మద్దతుదారులు 24 చోట్ల, సీపీఎం వారు 7 చోట్ల గెలిచారు. సిద్దిపేట మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించింది. మిగతా..2లో

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..



- బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.
- నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో..
- సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై..

## పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం

- గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై సీఎం మీడియా సమావేశం
- బీఆర్ఎస్, బీజేపీ ఒకేటేనన్న సీఎం
- 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలన్న ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్: : ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్?ను ఆదరించారని సీఎం రేవంత్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. హైదరాబాద్?లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్?రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

**పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం : సీఎం రేవంత్?**

ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ, మిగతా..2లో

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు
- కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా
- సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు



హైదరాబాద్: తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు. 2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం... 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే



వివరాలు 2లో..

- డీఎంకేపై విమర్శలు గుప్పించిన టీవీకే చీఫ్ దళపతి విజయ్
- దివంగత సీఎంలు అన్నాదురై, ఎంజీఆర్ అందరికీ స్ఫూర్తి అని వెల్లడి

ఢిల్లీ : తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, అగ్ర నటుడు దళపతి విజయ్ సంచలన కామెంట్స్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ డీఎంకేపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎంకేను దృష్టశక్తిగా అభివర్ణించారు. తన పార్టీ టీవీకేను పవిత్ర శక్తిగా చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోటీ పవిత్ర శక్తి - దుష్టశక్తి మధ్యనే ఉంటుందని

## 27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రద్దు, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ

దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృత చర్చ



మిగతాది 2లో

ఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వింగ్ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ నెల 27వ తేదీన జరగనుంది. కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్‌రేగా పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడంపై, అలాగే దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం!**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026 తొలి అర్ధభాగంలో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ వ్యూహాన్ని సీడబ్ల్యూసీ సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**ఎంజీఎన్‌రేగా రద్దుపై పోరాటం**

యూపీఏ ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేసి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి.

## గవర్నర్ ను కలవడానికి జగన్ తో పాటు 40 మందికి మాత్రమే అనుమతి



- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన
- గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలను సమర్పించనున్న జగన్
- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత కాలినడకన లోక్ భవన్ కు

## సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ... తెలంగాణ ఆర్థిక విధానాలపై ప్రశంసలు

విద్యుత్ రంగ సంస్కరణలను వివరించిన ముఖ్యమంత్రి

బడ్స్ చట్టం నోటిఫై చేయాలని కోరిన ఆర్బీఐ గవర్నర్

దేశ ఆర్థిక వృద్ధిపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలను ఆయన ప్రశంసించారు. ఆర్బీఐ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆర్బీఐ గవర్నర్‌కు వివరించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వెల్లడించింది. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా, అనియంత్రిత డిపాజిట్ స్కీమ్‌ల నిషేధ (బడ్స్) చట్టాన్ని రాష్ట్రంలో నోటిఫై చేయాలని ముఖ్యమంత్రిని ఆర్బీఐ గవర్నర్ కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ), ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద క్లెయిమ్ చేయని డిపాజిట్లపై ఆర్బీఐ చేపడుతున్న ప్రచారం గురించి కూడా ఆయన వివరించారు. రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వృద్ధి చెందుతున్నందున, ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నందున వడ్డీ రేట్లు చాలా కాలం పాటు తక్కువగానే ఉండే అవకాశం ఉందని బుధవారం గవర్నర్ వ్యాఖ్యానించినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) తన కథనంలో పేర్కొంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదిరితే దేశ ఆర్థిక వృద్ధి ఆర్బీఐ అంచనాలను మించిపోవచ్చని ఆయన చెప్పినట్లు ఆ కథనం వెల్లడించింది. ముఖ్యంగా అమెరికాతో ఒప్పందం వల్ల వృద్ధి రేటు అర శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.

## బడి పిల్లలకు గుడ్‌న్యూస్ 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం

- 'స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్' ఇదే మన విధానం
- టీటీడీ తరహాలో క్వాలిటీ చెకింగ్
- కలెక్టర్ల సదస్సులో సీఎం కీలక ఆదేశాలు
- రాష్ట్రవ్యాప్తంగా 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం



అమరావతి : పిల్లల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ప్రణాళిక రచించింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం అందనుంది. కడప జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయవంతమైన ఈ విధానాన్ని, ఇప్పుడు రాష్ట్రమంతటా విస్తరించనున్నారు. ఉండవల్లిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## బడి పిల్లలకు గుడ్?న్యూస్ 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం

విద్య, ఆరోగ్యంపై జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రమంతా స్మార్ట్ కిచెన్లే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇకపై స్మార్ట్ కిచెన్ల ద్వారానే ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం జిల్లాల వారీగా కిచెన్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం అవసరమైన భూములను వెంటనే పరిశీలించాలని కలెక్టర్లను ఆదేశించారు. కడపలో అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానాన్ని ఇటీవలే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు చూపించామని లోకేశ్ గుర్తు చేశారు. ఈ విధానం చూసి కేంద్ర మంత్రి ఫిదా అయ్యారని, ఇది చాలా బాగుందని ప్రశంసించారని తెలిపారు. స్మార్ట్ హెల్త్ – స్మార్ట్ చిల్డ్రన్: ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్' అన్నట్టుగా మన విధానం ఉండాలని సూచించారు. ఆహారం బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని, అప్పుడే పిల్లలు చురుగ్గా ఉంటారని సీఎం అభిప్రాయపడ్డారు. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, తమ జిల్లాలో చేపట్టిన 'స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్' ప్రాజెక్టు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇది చూసిన సీఎం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు కడప వెళ్లి అక్కడి స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని, ఆ మోడల్‌ను అధ్యయనం చేయాలని ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా తయారయ్యే ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా పంపాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా ఇక్కడి నుంచే ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కడప జిల్లాలోని అన్ని స్కూళ్లలో చిన్నారులకు, విద్యార్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం అక్కడి కలెక్టర్‌ను ఆదేశించారు. రైతు బజార్లలో 'న్యాచురల్' ఉత్పత్తులు: ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం రైతు బజార్లకు కూడా వర్తింపజేయాలని చంద్రబాబు అన్నారు. రైతు బజార్లలో ప్రకృతి వ్యవసాయ (న్యాచురల్ ఫార్మింగ్) ఉత్పత్తులు విరివిగా లభించేలా చూడాలన్నారు. వీటికి కూడా సర్టిఫికేషన్ ఉండాలని, నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేసే వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## గవర్నర్ ను కలవడానికి జగన్ తో పాటు 40 మందికి మాత్రమే అనుమతి

అమరావతి : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ఉద్యమం కీలక దశకు చేరుకుంది. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు అందజేసేందుకు ఆయన కాసేపట్లో లోక్ భవన్‌కు వెళ్లనున్నారు. అయితే, జగన్‌తో పాటు 40 మంది వైసీపీ నేతలకు మాత్రమే గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి లభించింది. ఇప్పటికే తన తాడేపల్లి నివాసం నుంచి జగన్ పలువురు ముఖ్య నేతలతో కలిసి విజయవాడకు బయల్దేరారు. బందర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కాలినడకన లోక్‌భవన్‌కు వెళతారు. పోలీసుల నిబంధనల మేరకు 40 మంది నేతల బృందం ఆయన వెంట వెళ్లనుంది. గవర్నర్‌తో భేటీ ముగిసిన తర్వాత జగన్ మీడియాతో మాట్లాడనున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుత ప్రభుత్వం వాటి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి, ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి వ్యతిరేకంగా అక్టోబర్‌లో 'రచ్చబండ' కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. ప్రజల నుంచి సేకరించిన ఈ సంతకాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా వైసీపీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

## చంద్రబాబును దార్శనిక నేతగా అభివర్ణించిన ఏపీ డిప్యూటీ సీఎం

లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే, లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉండగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని ఆరోపిస్తూ అప్పటి కేసీఆర్ సర్కార్ సీతక్క, బల్మూరి వెంకట్‌పై కేసు నమోదు చేసింది. ఆ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగానే ఇవాళ వారిద్దరూ న్యాయస్థానం ముందు హాజరయ్యారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..

హైదరాబాద్, డిసెంబర్ 18: బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు.

## కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..

కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రద్దు, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ

కొందరు ప్రతిపక్ష నేతలు వీబీ జీ రామ్ జీ బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఆ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అయితే కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది కేవలం పథకానికి పేరు మార్చడం కాదని, ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి హామీ పథకాన్ని వ్యవస్థాపితంగా అంతమొందించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కానీ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

### పేదల హక్కును లాక్కుంటున్నారు

కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం పేదల నుంచి పని చేసే హక్కును లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఇది ఎంజీఎన్‌రేగా పథకానికి మరణశాసనమని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఎంజీఎన్‌రేగా ద్వారా కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి లభించిందని, ముఖ్యంగా కష్టకాలాల్లో ఇది పేదలకు పెద్ద అండగా నిలిచిందని కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తున్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకాన్ని తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలను అవమానించడమేనని పార్టీ ఆరోపిస్తోంది.

### కొత్త బిల్లులో ఏముంది?

బిల్లు ప్రకారం, ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధి హామీ కల్పిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే, ఈ ఉపాధి అమలు విధానం, నిధుల కేటాయింపు, పని లభ్యత వంటి అంశాల్లో స్పష్టత లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. చట్టం అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా రాష్ట్రాలు కొత్త చట్టానికి అనుగుణంగా తమ పథకాలను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, దీనివల్ల కేంద్రం బాధ్యత తగ్గిపోయి, రాష్ట్రాలపై భారం పడుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

రాజకీయ వ్యూహంపై కీలక నిర్ణయాలు

సమావేశంలో ఎంజీఎన్‌రేగా అంశంతో పాటు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చ జరగనుంది. బిహార్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష, సంస్థాగత మార్పులు, రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం వ్యూహాత్మక ప్రణాళికలు సమావేశంలో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. మొత్తానికి, డిసెంబర్ 27న జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం పార్టీ భవిష్యత్ దిశను నిర్ణయించే కీలక మలుపుగా మారనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఆ విధానాలు దేశానికే ఆదర్శం - మంచి ఫీడ్ బ్యాక్‌తో మరింత ఉత్సాహం



జిల్లాల్లో అత్యుత్తమ విధానాల ద్వారా సేవలందిస్తున్న కలెక్టర్లను సీఎం అభినందించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో రావాలని పిలుపునిచ్చారు. సాంకేతికత ద్వారా వినూత్న ఆలోచనలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలని దిశానిర్దేశం చేశారు. విద్యాశాఖలో ఈ మార్పు జరగాలని ఆకాంక్షించారు. కలెక్టర్లు మరింత మెరుగైన మోడళ్లతో కొత్త విధానాలు అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ముస్తాబు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. టీటీడీ తరహాలో తనిఖీ వ్యవస్థ: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలన్నారు. కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?కు చూపించామని ఆయనకు ఈ విధానం నచ్చిందని అన్నారు. కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని కోరారు. స్మార్ట్ కిచెన్?కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయమని టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలని తెలిపారు. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలని, సర్టిఫికేషన్?తో పాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందించాలని సూచించారు. కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఈ బెస్ట్ ప్రాక్టీసెస్?ను మరింతగా విస్తృతపరిస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుందని సీఎం అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చిందని 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో చేసిన మోడల్?ను ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్?లో ఏఐ వినియోగం ప్రాజెక్టుపై అనంతపురం కలెక్టర్ ఆనంద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్ టూల్ తయారు చేసి యూజర్లకు అనువుగా మార్చామని వివరించారు. నాటుసారా తయారీ గ్రామాల్లో మార్పు: అనంత జిల్లాలో గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్?ను సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సీఎం చెప్పారు. తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటి నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయన్నారు. ప్రాజెక్టు మార్పు అనే వినూత్న ఆలోచన ద్వారా 140 నాటుసారా తయారీ గ్రామాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడం పట్ల ఏలూరు జిల్లా కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. కేవలం అరెస్టులు, కేసులతో వారి జీవితాల్లో మార్పు తీసుకురాలేమని ఇలాంటి కార్యక్రమాల ద్వారానే వారిలో మార్పు తీసుకురావచ్చని నిరూపించారన్నారు. ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణపై కూడా దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులను కూడా మార్చేలా ఉపాధి కల్పించాలని సీఎం ఆదేశించారు. శాఖలన్నీ ఇంటిగ్రేట్ చేసి రైతులకు ప్రయోజనకరంగా మార్చవచ్చనేది నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా నిరూపించారని సీఎం అభినందించారు. సహాయక సంఘాలను ఏర్పాటు: మానవ వనరులు సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుందని ప్రశంసించారు. అమరావతిలోనే ఉండమని హిమాన్షును కోరానని కానీ ఓ జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తానని కలెక్టరుగా వెళ్లి చక్కగా పని చేస్తున్నారన్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయాలన్నారు. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించాలని రైతులకు వ్యయం తగ్గాలని అత్యధిక ఆదాయం అందాలని సీఎం అన్నారు. స్వర్ణాంధ్ర-2047 10 సూత్రాలపైనా కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. జీరో పావర్టీ, పాపులేషన్ మేనేజ్‌మెంట్, నైపుణ్యం-ఉపాధి కల్పన, నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రాడెక్టు పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్?లు ఇచ్చారు. రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేటు తక్కువగా నమోదయ్యేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ప్రజారోగ్యం కాపాడేలా పౌల్ట్రీ సహా ఇతర మాంసపు ఉత్పత్తుల్లో గ్రోత్ ప్రమోటర్లను నియంత్రించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## 'పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో 12,702 పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్? కార్యకర్తలందరికీ ధన్యవాదాలు చెప్పారు. 7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందని, 820 సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? రెబల్? అభ్యర్థులు గెలిచారని వివరించారు. 62 శాతం సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందన్నారు. చాలా గ్రామాల్లో బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి పని చేశాయని, సహకరించుకున్నాయని ఆరోపించారు. బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి 33 శాతం సీట్లను గెలుచుకున్నాయని పేర్కొన్నారు. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం : '94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం సాధించింది. బీఆర్?ఎస్? 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధించింది. ముథోల్? నియోజకవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజకవర్గాల్లో ఆధిక్యం సాధించాం. రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్? స్పష్టమైన ఆధిక్యం సాధించాం. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నాం. ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.' అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదంటున్నారు : స్పీకర్? నిర్ణయంపై బీఆర్?ఎస్? నేతల మాటలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమేనని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేనట్లుగా బీఆర్?ఎస్? నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదని బీఆర్?ఎస్? నేతలు అనటం హాస్యాస్పదమని అన్నారు. ప్రధాని మార్పు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. గాంధీ పేరును తొలగించడం దారుణం : ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించటం దారుణమని సీఎం రేవంత్?రెడ్డి ఆగ్రహించారు. కేంద్రంలోని బీజేపీ రాహుల్?గాంధీపై కోపంతో రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్రంలోని బీజేపీ దురాలోచన అని విమర్శించారు. 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్? 2/3 వంతు సీట్లు, బీఆర్?ఎస్?-బీజేపీకి కలిపి 1/3 వంతు సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్?ఎస్?, బీజేపీ మధ్య అవగాహన భవిష్యత్? పొత్తుకు ఇదే నిదర్శనమని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్‌తో చర్చకు సిద్ధం : కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించి అధికారంలోకి వచ్చామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గజ్వేల్? నియోజకవర్గంలో మెజార్టీ గ్రామపంచాయతీలు గెలిచామన్నారు. కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో లేరని గజ్వేల్? ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని గజ్వేల్? నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని చెప్పారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్?తో చర్చకు సిద్ధమని సవాల్? విసిరారు. కృష్ణా, గోదావరి జలాలపై పూర్తి వివరాలతో కేసీఆర్? అసెంబ్లీకి రావాలన్నారు. కృష్ణా జాల్లో 299 టీఎంసీలకే ఒప్పుకుని సంతకం పెట్టిందెవరో ప్రజలకు తెలుసు అని అన్నారు. కృష్ణా బేసిన్?లో ఒక్క ప్రాజెక్టుకూ కేసీఆర్? అనుమతులు సాధించలేదన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తాం : మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికలపైనా త్వరలో నిర్ణయం. అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రిజర్వేషన్ల



అంశాన్ని కూడా సభలో చర్చించి ముందుకెళ్తాం. కేటీఆర్? కాంగ్రెస్? గురించి కాకుండా హరీశ్?రావు గురించి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. హరీశ్?రావు తన వెనకాల తవ్వుతున్నారని కేటీఆర్? ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్? వర్కింగ్? ప్రెసిడెంట్? అయ్యాక అన్ని ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. కేటీఆర్?ను తప్పించాలని హరీశ్?రావు వర్గం ఇప్పటికే ప్రచారం చేస్తోందన్నారు. కేటీఆర్? నాయకత్వాన్ని మార్చాలని హరీశ్?రావు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. హరీశ్?రావు ప్రయత్నాన్ని తిప్పి కొట్టేందుకే కేటీఆర్? పర్యటనలు చేస్తున్నారని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. "ఈ ఫలితాలనే చూసే అద్భుతం అనుకుంటున్నారు. చాలా సంతోషం ఈ అద్భుతాలే 2029లోనూ కూడా రిపీట్? అవుతాయి. 2/3 వంతుల మెజార్టీతో మళ్లీ కాంగ్రెస్? అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్?ను లేఖ రాయమన్నాం. మూడో, నాలుగో రోజుల్లో కృష్ణా, గోదావరి నదుల జలాలకు సంబంధించి ఎవరు ఏం చేశారో కూలంకశంగా చర్చ చేద్దాం. పదేళ్ల వారి అన్యాయాన్ని, మాకు 299 టీఎంసీల నీళ్లు చాలు అని చెప్పి సంతకం చేసిన విషయాన్ని చర్చించేందుకు సిద్ధం. తెలంగాణకు కావాల్సిన జెక్టులను సాధించలేదు

## పల్లెపోరులో కాంగ్రెస్ జోరు - మూడు విడతలోనూ 2,246 స్థానాల్లో విజయం

మొదటి పేజి తరువాయి



31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో బీఆర్?ఎస్? విజయం సాధించింది. బీజేపీ 688 స్థానాలు పొందగా ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.

తెలంగాణ పంచాయతీ ఎన్నికలు 2025 పూర్తి ఫలితాల కోసం ఈ లింక్?పై క్లిక్ చేయండి

మంత్రులు వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకొని ఎక్కువ స్థానాల్లో పార్టీ మద్దతుదారులను గెలిపించుకునేందుకు కృషి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో 180 పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులు 142చోట్ల, బీఆర్?ఎస్? 26 చోట్ల గెలిచాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో 131కి 90 కాంగ్రెస్, 21 చోట్ల బీఆర్ఎస్? మద్దతుదారులు నెగ్గారు. మంత్రి పొంగులేటి నియోజకవర్గం పాలేరులో 134కి 91 కాంగ్రెస్‌కు, 32 బీఆర్ఎస్?కు దక్కాయి. మంత్రి తుమ్మల ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మంలో 37 పంచాయతీల్లో 25 సర్పంచి పదవులు కాంగ్రెస్‌కు, 11 బీఆర్ఎస్?కు దక్కాయి. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యేగా ఉన్న హుజూర్‌నగర్‌లో 146 సర్పంచి పదవులకు 94 చోట్ల కాంగ్రెస్, 26 చోట్ల బీఆర్ఎస్? వారు నెగ్గారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న నల్గొండలో 114కి కాంగ్రెస్81, బీఆర్ఎస్? 28 స్థానాల్లో పాగా వేశారు. పొన్నం ప్రభాకర్ ప్రాతనిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌లో 171కి 88 కాంగ్రెస్, 52 చోట్ల బీఆర్ఎస్? మద్దతుదారులు నెగ్గారు. మహిళా ఓటర్లే ఎక్కువ : ఖమ్మం, నల్గొండ, హనుమకొండ, భద్రాద్రి, జగిత్యాల, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో కాంగ్రెస్ అధిక ఆధిక్యాలను పొందింది. అంతకు ముందు ఉదయం నుంచి ఓటర్లు తమ హక్కు ఉపయోగించుకున్నారు. మూడో విడతలో 85.77 % పోలింగ్ నమోదైంది. రెండో విడత కంటే ఇది 0.9 % తక్కువ. మూడు విడతల్లో కలిపి 85.30 % ఓట్లు పోల్? అయ్యాయి. మూడో విడతలోనూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే పోలింగ్ అత్యధికంగా 92.56 % నమోదైంది. ఇక్కడ మహిళలు (92.33) శాతం కంటే పురుషులు (92.79 శాతం) ఎక్కువగా ఓటు వేశారు. నిజామాబాద్‌లో అత్యల్పంగా 76.45 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడతలో మొత్తం ఓటర్లు 50,56,334 మందికి గాను 43,37,024 (85.77 శాతం) ఓట్లు పోలయ్యాయి. వారిలో మహిళా ఓటర్లే ఎక్కువ. మొత్తం 25,77,683 మహిళా ఓటర్లలో 85.96 % అంటే 22,15,683 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. పురుష ఓటర్లు 24,78,519 మంది కాగా 21,21,269 (85.59 శాతం) ఓట్లు పోల్ అయ్యాయి. 142 ఇతరుల్లో 72 (50.70 శాతం) మంది ఓట్లు వేశారు. ముగిసిన ఎన్నికల ప్రక్రియ : తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు మినహా అన్ని ప్రదేశాల్లో ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. నిర్మల్ జిల్లా ముథోల్‌లో 10,232 మంది ఓటర్లు ఉన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు 500 మంది వరకు ఓటర్లు వివిధ వార్డుల్లో వరుసలో ఉన్నారు. ఇక్కడ మధ్యాహ్నం 2.30 గంటలకు పోలింగ్ ముగిసింది. మూడో విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిలు వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించారని జిల్లా కలెక్టర్లు, అధికారులు, పోలింగ్ సిబ్బందిని సీఎస్ అభినందించారు. పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారని శివధర్‌రెడ్డి తెలిపారు. నవంబర్? 25 నుంచి మొదలైన ఎన్నికల ప్రక్రియ బుధవారంతో ముగిసింది.

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే

మొదటి పేజి తరువాయి

సామాన్య ప్రజలు అనేక సమస్యలతో!

గురువారం ఈరోడ్‌లో నిర్వహించిన టీవీకే బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దివంగత ఏఐఏడీఎంకే నేతలు ఎం.జి.రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలితలు డీఎంకేను తరచూ దుష్టశక్తిగా పిలిచేవారని ఆయన గుర్తు చేశారు. అదే సంప్రదాయాన్ని తాము కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్టాలిన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.

### కరూర్ ఘటన తర్వాత!

సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీ తర్వాత విజయ్ నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే కావడం గమనార్హం. ఆ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో, ఆ తర్వాత ఆయన కాంచీపురంలో పరిమిత సంఖ్యలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అలాగే పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఒక సభను నిర్వహించారు. అయితే తమిళనాడులో మాత్రం కరూర్ ఘటన తర్వాత నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే. సీనియర్ నాయకుడు కైఏ సెంగొట్టయన్ ఇటీవల టీవీకేలో చేరడంతో ఈ సమావేశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. మాజీ అన్నాడీఎంకే మంత్రి, పార్టీ ప్రముఖుడు అయిన సెంగొట్టయన్ 2025 నవంబర్ చివరలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అధికారికంగా టీవీకేలో చేరారు. అంతకుముందు అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురయ్యారు.



### ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదు!

ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ప్రజల మద్దతుతో ఆ ప్రయత్నాలు విఫలమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. దివంగత సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీఆర్?లు తమిళ ప్రజలందరికీ స్ఫూర్తి అని, వారు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని విజయ్ స్పష్టం చేశారు. తమ రాజకీయ ప్రసంగాల్లో వారి పేర్లు ప్రస్తావించడంపై ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదని ఆయన నొక్కి చెప్పారు. డీఎంకే తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోందని, టీవీకే వృద్ధిని అడ్డుకోవడానికి "దుర్మార్గపు రాజకీయాలకు" పాల్పడుతోందని ఆరోపించారు. నీట్ మినహాయింపు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ, డీఎంకే నిరంతర తప్పుడు ప్రచారాలను నిర్వహిస్తోందని ఆరోపణలు చేశారు. టీవీకే బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదగకుండా నిరోధించడమే అధికార పార్టీ ఏకైక ఎజెండా అని విజయ్ అన్నారు. "నేను వికారమైన రాజకీయాలను అర్థం చేసుకోగలను, కానీ మేం అలాంటి రాజకీయాలను ఎప్పటికీ పాటించం" అని ఆయన నొక్కి చెప్పారు. టీవీకే దార్శనికతను హైలైట్ చేస్తూ, కాంచీపురం సమావేశంలో పార్టీ అధికారంలోకి వస్తే ఏమి చేయాలో స్పష్టంగా జాబితా చేసిందని విజయ్ అన్నారు. సంక్షేమ పథకాలపై తన వైఖరిని స్పష్టం చేస్తూ, సబ్సిడీలకు తాను వ్యతిరేకం కాదని, కానీ డీఎంకే ప్రజలను "ఓసీ" అని ముద్ర వేయడం ద్వారా వారి పరువు తీసేస్తున్నారని ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. ఉచితంగా లేదా వేరొకరి ఖర్చుతో దీనిని ఉపయోగించాలని ఆయన అన్నారు. మరోవైపు, విజయ్ ర్యాలీలో తమిళగ వెట్రీ కజగం మద్దతుదారుడు స్పృహ కోల్పోయాడు. మద్దతుదారుడిని వెంటనే వైద్య సహాయం కోసం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అతడి గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసింది

**కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసింది**

**నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు నరేంద్ర మోదీ, అమిత్ షా రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బగా మారింది.**

**మోడీ ప్రభుత్వాన్ని విముక్తి కల్పించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు**




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఏఐసిసి మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు నేషనల్ ఎరాల్డ్ పత్రికలో పెట్టుబడుల వ్యవహారంపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పేర్లు అక్రమంగా చేర్చినందుకు గాను వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయం ముందు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం కన్నా ఎక్కువగా ఈ డి, సిబిఐ విశ్వసించినదని అన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు నరేంద్ర మోదీ, అమిత్ షా రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బగా మారింది అని,నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసింది, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసింది అని అన్నారు.బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఇడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుంది అని,కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో 'తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చింది అనిసత్యం గెలిచిందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని విముక్తి కల్పించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

# బిజెపి నుండి బి ఆర్ ఎస్ పార్టీ లోకి ఉపసర్పంచ్ చేరిక

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామం నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ కందాడ ధర్మారెడ్డి తన అనుచరులతొ కలిసి వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బి ఆర్ ఎస్ భవన్ (జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం) లో వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగింది. ఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల జనరల్ సెక్రెటరీ ,శివకుమార్, మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, మండల బీసీ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, నాయకులు హన్మంత్ రెడ్డి, బిచ్చయ్య, ప్రవీణ్, రాములు, జంగయ్య మరియు వెంకటేష్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు

**జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్**



**అక్షర విజేత దేవరకద్ర : -** నూతనంగా ఎన్నికైన సర్పంచులకు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. దేవరకద్ర మండలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లకు జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోన రాజశేఖర్ గురువారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ప్రతినిధులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను మరింత బలోపేతంగా పెంచాలని ఆయన ఆకాంక్షించారు. విజయం సాధించిన ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్‌కు పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. దేవరకద్ర మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సేవలు దోహదపడాలని, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ ను అభినందించిన

**దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**అక్షర విజేత దేవరకద్ర : -** దేవరకద్ర మండల పరిధిలోని బిఆర్ఎస్ సర్పంచ్ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. దేవరకద్ర మండల పరిధిలోని గద్దెగూడెం గ్రామానికి చెందిన పూల గల మంగమ్మ వెంకట రాములును దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ను అన్నసాగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ ఉలగల మంగమ్మ వెంకట్ రాములు, మాజీ సర్పంచ్ గురు ప్రసాద్, మాజీ ఎంపిటిసి బాల గణేష్, పార్టీ ఆంజనేయులు నూరే రాములు, బి నారాయణ, గ్రామ ముఖ్య నాయకులు మందగిరి వెంకట రాములు, నూరే రాములు, మాల నాగన్న, గ్రామ పెద్దలు వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లను వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# బుద్ధారం గ్రామ సర్పంచ్ దంపతులను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం బుద్ధారం గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన మున్నూరు కాపు బిడ్డ విడిదినేని శ్రీలత అశోక్ దంపతులను గణపురం మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్ సంఘం సభ్యులు, ఆవుల రవి కిరణ్ పటేల్, డాక్టర్ చెల్లుమల్ల సంపత్ పటేల్, తోట రవి పటేల్, బొట్ల రాజు పటేల్, కొవ్వూరి మహేందర్ పటేల్, తోట నవీన్ కుమార్ పటేల్,పత్తెం రాజు పటేల్, చింతనిప్పుల సంపత్ పటేల్, సుంకరి రమేష్ పటేల్, వెలిశాల శశిధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు. చిన్నలబుడు పంచాయితీలో టిడిపి జోష్..

**అక్షర విజేత అరకులోయ :** అరకు వ్యాలీ మండలం కేంద్రంలో గల చిన్నలబుడు పంచాయితీలో గొందివలస , దొర వలస, గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, వైసిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ గేమాల చిరంజీవి, బురిడీ సుందరమ్మ, ముసిరి మల్లన్న, సాగరా రామారావు, సుమారు 150 కుటుంబాలు,గురువారం టిడిపి సీనియర్ నాయకుడు సర్పంచ్ అభ్యర్థి కిల్లో శ్యామ్, ఆధర్యంలో టిడిపి పార్టీలో చేరికలు జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ,టిడిపి అరకు ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర, గారి చేతుల మీదగా వైసిపి నాయకులను కార్యకర్తలను టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వారితోపాటు అరకు వ్యాలీ టిడిపి మండల అధ్యక్షుడు లోక్కయి మహాదేవ్, సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పాల్గొన్నారు, ఈ సందర్భంగా అరకు టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రశంసిస్తారని ఈ అభివృద్ధి పనులను చూసి వైసిపి నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై అభివృద్ధిలో భాగస్వామి కావాలని వారు కోరుకుంటూ టిడిపి పార్టీలో తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు, ప్రజల అభివృద్ధిని కోరుకునే పార్టీ ఏకైక పార్టీ టిడిపి పార్టీ ప్రజలు నమ్ముతున్నారు, ఈ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగాలంటే కేవలము మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని వారన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నానలబుడు టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ గొల్లూరి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ కిల్లో దయ, టిడిపి సీనియర్ నాయకుడు బురిడీ గోకుల్ దాస్, బుడ్డి పరమానందం వార్డ్ నెంబర్, తామల్ల కన్నయ్య వార్డ్ నెంబర్, గొల్లూరి రాజు. మజ్జి నారాయణ, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు భగత్ రాం, గ్రామ కమిటీ అర్జున్, కమిటీ నెంబర్ మధుసూదన్, కిల్లో బసవరావు, లోకో సీతారాం, సింహాద్రి, కొల్లూరి జగబంధు, కిల్లో బాబురావు, పొద్దు మోహన్, ముసిరి అప్పన్న, తామల భీమరాజు, గుమ్మడి రామన్న, కుర్ర సుబ్బారావు, సోమన్న తామల సోమన్న, శోబోయి పోలన్న, తామల జగబంధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సాంకేతిక విప్లవానికి మనమెంత దూరంలో ఉన్నాం.?

**డిజె ఎఫ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు**



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఉరకలు పరుగులతో వస్తోన్న సూక్ష్మ సాంకేతికపరిజ్ఞాన నానో టెక్నాలజీ విప్లవం గురించి ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నారు. ఈ విప్లవానికి భారత దేశం ఎంత దూరంగా ఉంది లేక ఎంత దగ్గరగా ఉంది అన్న విషయంపై మన దేశంలోని శాస్త్ర ప్రపంచంలో చర్చ జరుగుతోంది. ఇంటర్నెట్ వెబ్సైట్లల్లో వెతుకుతుంటే ఈ మధ్య కాలంలో సూక్ష్మ సాంకేతిక పరిజ్ఞానా నికి సంబంధించిన అనేక వ్యాపార ప్రకటనలు కనిపిస్తున్నాయి. నానోవరల్డ్ అనే డెన్మార్క్ సంస్థ తమవద్ద 'సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానంతో తయారైన ఉపరితల రక్షణ ఉత్పత్తులు దొరుకుతాయని ప్రకటస్తే, అమెరికాలోని వర్జీనియాకు చెందిన మెటిక్యులమ్ ఇన్స్ అనే సంస్థ తమ వద్ద సూక్ష్మ సాంకేతిక నిపుణులు లభిస్తారని తెలియజేస్తోంది. అల్ట్రా-ప్రెసిషన్ మాన్యుఫాక్చరింగ్లో అన్ని రకాల సేవలు అందించగలం అని సింగపూర్ కు చెందిన నానోటెక్నాలజీ మాన్యుఫాక్చరింగ్, అనే సంస్థ ప్రకటిస్తుంది. కాని భారత దేశానికి చెందిన ఒక్క సంస్థకూడా ఇటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు కనిపించదు. కారణం, ఈ రంగంలో మనం వెనుకబడి ఉండడమే. ప్రభుత్వం ప్రకటనల వరకే గాని నిధుల విషయంలో ఈ రంగాన్ని పెద్దగా పట్టించుకోక పోవడం, ప్రయివేటు సంస్థలకు దీనిపై పెద్దగా ఆసక్తి లేకపోవడంతో మొత్తం మీద భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ రంగంలో మన దేశం బాగా వెనుకబడి పోయింది. ఈ రంగంపై 2002లో ప్రపంచంలోని అన్ని దేశాలూ కలిపి 200 కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే భారత ప్రభుత్వం అదే సంవత్సరం 40 లక్షల డాలర్లు ఖర్చు చేసింది. అంటే మొత్తం ఖర్చులో 0.2 శాతమన్న మాట. అమెరికా ప్రభుత్వం 2001 తరువాత సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానా నికి సంబంధించిన పరిశోధన అభివృద్ధిపై ఖర్చు గణనీయంగా పెంచింది. ఈ రంగంలో అందరికన్నా ముందుండాలన్న ఉద్దేశ్యంతో అది జాతీయ నానోటెక్నాలజీ ఇనియేషిటివ్ అనే పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2001లో ఈ కార్యక్రమానికి 46.4 కోట్ల డాలర్లు ఖర్చు చేసిన అమెరికా 2005 నాటికి ఖర్చును 108 కోట్ల డాలర్లకు పెంచింది. అంటే నాలుగేళ్లలో రెట్టింపు చేసింది. ఆసియా ఖండంలో చైనా, జపాన్, దక్షిణ కొరియాలు ఈ రంగంపై శ్రద్ధ పెట్టాయి. 2005లో చైనా ఈ రంగంలో పరిశోధనపై 25 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. నానోసైన్సు పరిశోధనలో కూడా భారత దేశం ఇతర దేశాలతో పోలిస్తే చాలా వెనుకబడి ఉంది. ఉదాహరణకు మన దేశం ఇప్పటివరకు ఈ రంగంలో 100 పరిశోధనా పత్రాలు వెలువరించగా చైనా ఒక్క ఏడాదిలోనే 200 పత్రాలకు పైగా వెలువరిస్తోంది. నానో స్థాయి ఇంజినీరింగ్, సైన్సు పత్రాల ప్రచురణ శాతాల దృష్ట్యా చూస్తే మొత్తం ప్రపంచంలో వెలువడిన పత్రాల్లో 1990లో చైనా 7.5 శాతం పత్రాలు వెలువరించగా 2004 నాటికి ఇది 18.3 శాతానికి పెరిగింది. సూక్ష్మ సాంకేతికరంగం లో మన దేశం పరిస్థితి గురించి తెలుసుకోడానికి ఈ వివరాలు ఉపయోగపడతాయి. అయితే పరిస్థితి అంతా నిరాశాజనకంగా లేదు. ఇటీవలి కాలంలో మన దేశంలో కూడా ఈ రంగంలో పరిశోధనలు పెరుగుతున్నాయి. 2001లో దేశంలో 'నానో సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనీషియేటివ్' పేరుతో కార్యక్రమం ప్రారంభించబడింది. కాని ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు ఖర్చు చేసింది సుమారు వందకోట్ల రూపాయలు మాత్రమే. మన దేశంలో కూడా విద్యార్థులు ఇటీవలి కాలంలో ఈ రంగంపై ఆసక్తి చూపుతున్నారు. కాని వారికి శిక్షణ ఇవ్వడానికి కావలసిన పరికరాలు లేవు. మొదట్లో ఇటువంటి ఇబ్బందులున్నా ఇటీవలి కాలంలో ఈ రంగంలో నిపుణులు పెరగడానికి అవకాశాలు మెరుగైనాయి, అని బెంగుళూరులోని ఐఐటి ప్రొఫెసర్ అజయ్ మసూద్ చెప్పారు. ఒక నానోమీటర్ వ్యాసం గల సూక్ష్మాతిసూక్ష్మ వస్తువులను చూడగలిగే అటామిక్ ఫోర్స్ మైక్రోస్కోపులూ, ఇతర పరికరాలూ కొన్ని సంస్థల్లో లభ్యమవుతున్నాయని చెప్పారు. అయితే ఇప్పటికీ అంత సూక్ష్మ పరికరాలను ఖచ్చితంగా కొలవగలిగే పరికరాల కొరత ఉండనే ఉందని నిపుణులు చెబుతున్నారు. నిధుల కొరత అధిగమించే పేరుతో మన ప్రభుత్వం ఈ రంగంలో ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోంది. కాని అక్కడ కూడా ఫలితాలు పెద్ద ఆశాజనకంగా లేవు. మానవ శరీరంలో ఏ భాగానికి కావాలంటే ఆ భాగానికి మాత్రమే వెళ్లి పనిచేయగల మందులను నానోటెక్నాలజీతో తయారు చేయడం కోసం ఇటీవల రెండు ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య కార్యక్రమాలు ప్రారంభమైనాయి. కొన్ని ఇతర దేశాలతో ముఖ్యంగా జర్మనీ, ఇటలీ, అమెరికా, తైవాన్లతో కలిసి ఈ రంగంలో మన నిపుణులు కొంత పరిశోధనా కృషి చేపట్టారు. బెంగుళూరులో ఈ రంగంలో మంచి పరిశోధన సాగుతోంది. ముఖ్యంగా కార్బన్ నానోట్యూబ్లు, మంచి నీరు, గాలిని శు భ్రం చేసే నానోపౌడర్లు తయారు చేసేందుకు గట్టి కృషి జరుగుతోంది. ఇప్పటికే ఈ పరిశోధనాలయాల నుండి నాలుగు రకాల నానో ఉత్పత్తులు పారిశ్రామిక రంగానికి బదలాయించబడ్డాయి. వాటిలో వెండి నానోపార్టికిల్స్ను ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీరు శుభ్రం చేసే వ్యవస్థ కూడా ఉంది. నానోపౌడర్లతో కూడిన కోటింగ్ పదార్థాలు కూడా తయారయ్యాయి. అయితే ప్రపంచ వ్యాపితంగా ఉత్పత్తవుతున్న వాటితో పోలిస్తే మన దేశంలో అవుతున్న నానోఉత్పత్తులు చాలాచాలా తక్కువ. ఈ రంగంపై అటు ప్రభుత్వమూ, పరిశోధనాల శాలలూ మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉంది. 2004లో నాటి మన రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం పై పరిశోధనను ముందుకు తీసుక పోయేందుకు నానోసైన్సు నిపుణులతో ఒక జాతీయ సమావేశం నిర్వహించారు. అక్కడ ఒక జాతీయ స్థాయి కార్యక్రమాన్ని కూడా రూపొందించారు. రానున్న అయిదేళ్ల కాలంలో ఈ రంగంపై ఏడాదికి 100 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేయాలని ఈ కార్యక్రమంలో సిఫార్సు చేశారు. దేశ వ్యాపితంగా పది మినీ నానో పరిశోధనా కేంద్రాలు నెలకొల్పాలని కూడా సూచించారు. ప్రతి కేంద్రానికీ సుమారు 20 కోట్ల రూపాయలు కేటాయించి నానో సైన్సుకు చెందిన ఒకటో రెండో నిర్దిష్ట విషయాలపై పరిశోధన కార్యక్రమాలను అప్పగించాలని నిర్ణయించారు. 11వ పంచవర్ష ప్రణాళికలో ఈ రంగంలో 900 కోట్ల రూపాయలు సుమారు 20 కోట్ల డాలర్లు, ఖర్చు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికా సంఘం ఈ ఖర్చుకు అమోదించింది. కాని చైనా ఒక్క 2005 లోనే ఖర్చు చేసిన 25 కోట్ల డాలర్లు సుమారు 1125 కోట్ల రూపాయలు,తో పోలిస్తే, అమెరికా 2005లో ఖర్చు చేసిన 108 కోట్ల డాలర్లు సుమారు 4850 కోట్ల రూపాయలు,తో పోలిస్తే మనం చేసే ఖర్చు చాలాచాలా తక్కువ. కొద్ది కాలంలో ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందనుకున్న సూక్ష్మ సాంకేతికపరిజ్ఞానం పై ఇప్పుడు ఎంత ఖర్చు చేస్తే, అంతగా ఫలితాలు వస్తాయి. లేకుంటే ఇతర దేశాలతో మనకు ఉన్న అంతరం మరింత పెరిగిపోతుంది.. డిజె ఎఫ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# కోహెడ గ్రామంలో ప్రజాస్వామ్యానికి కొత్త చరిత్ర బారి మెజారిటీతోకోహెడ గ్రామంలో ప్రజాస్వామ్యానికి కొత్త చరిత్ర బారి మెజారిటీతో సర్పంచ్‌గా బందెల బాలకిషన్, సుజాత ఘన విజయం




**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** కోహెడ గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యల పరిష్కారం. ఈ మూడు ఆశయాలను అస్త్రాలుగా చేసుకుని ప్రజల ముందుకి వచ్చి సర్పంచ్ గా విజయం సాధించిన బందెల బాలకిషన్ సుజాత, సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో చరిత్ర సృష్టించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుంచే గ్రామం మొత్తం ప్రజాస్వామ్య ఉత్సాహంతో మార్మోగింది. ఓటర్లలో కనిపించిన చైతన్యం, ప్రజలలో కనిపించిన మార్పు అభివృద్ధిపై ఉన్న నమ్మకం.. ఇవన్నీ ఈ విజయాన్ని సాధారణ ఎన్నికల విజయం కాకుండా ప్రజల తీర్పుతో వచ్చిన అభివృద్ధి ఉద్యమంగా నిలిపాయి. ఎన్నికల ప్రచారం మొదలైన రోజునుంచే మారుమూల వీధుల నుంచి గ్రామం మధ్యవరకు ప్రజల దృష్టిలో నిలిచేలా సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత తన విధానాలను స్పష్టంగా వివరించారు. ప్రతి ఇంటికి నీరు, ప్రతి వీధికి వెలుగు, ప్రతి బిడ్డకు విద్య, ప్రతి రైతుకు రక్షణ అనే నినాదంతో ప్రజల గుండెల్లో చోటు సంపాదించారు. ముఖ్యంగా బాడుగుల చెరువు సుందరీ కరణ, నీటి సమస్య పరిష్కారం బోర్లు, ప్రమాదకర రోడ్ల మరమ్మత్తు, మంచి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత యువత కోసం ప్రత్యేక అభివృద్ధి ఎన్నికల ప్రచారంలో మొదటి రోజు నుంచే అభ్యర్థి ఒక్క ఇల్లును కూడా వదలకుండా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలు నీళ్లు తెచ్చుకునే చోట, ఆటలు ఆడుతున్న యువత దగ్గర, వృద్ధులు కూర్చునే చెట్టు నీడలో ప్రజలు ఉన్న ప్రతిచోటా చేరి వారి సమస్యలు విని, వాటికి దీర్ఘకాలిక పరిష్కారాలు చూపే మార్గాలను వివరించారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద కష్టాలలో ఒకటి. బోర్లు ఎండిపోవడం, పాత పైపులైన్లు లీక్ అవడం, వేసవికాలంలో నీటి కొరత తీవ్రమవడం వంటి అంశాలను గత నాయకులు పట్టించుకోక పోవడం వల్ల సమస్యలు మరింత పెరిగిపోయాయి. ఈ పరిస్థితులను మార్చాలని సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత ఇచ్చిన హామీ నీటి కోసం ఎవరు ఇబ్బంది పడకుండా గ్రామానికి శాశ్వత తాగునీటి తెస్తాం అనే మాట ప్రజల్లో నమ్మకం కలిగించింది. గ్రామ అభివృద్ధిలో అత్యంత కీలకమైన సమస్యలను నమోదు చేసుకునే డిజిటల్ సిస్టమ్, ప్రతి సమస్య పరిష్కారానికి సమయం కేటాయింపు, గ్రామంలో పారదర్శక పాలన కొనసాగేందుకు తీసుకునే చర్యలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచాయి. ప్రచారం సమయంలో కొన్ని సమస్యలను నమోదు చేసి వాటిని అధికారులకు చేరవేయడం ప్రజలను ఆకట్టుకుంది. గ్రామ రోడ్ల సమస్య కూడా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న అంశమే. కొన్ని వాడల్లో సిసి రోడ్లు గుంతలతో నిండిపోవడం, రోజు వారికాలాన్ని కష్టంగా మారుస్తున్నాయి. సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత ఈ సమస్యను గుర్తించి మొదటి ఏడాదిలోనే ప్రధాన రోడ్లను పూర్తిగా రిపేర్ చేసి, గ్రామంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. అని ప్రకటించారు. ఈ హామీ యువతతో పాటు గ్రామ ప్రజల్లో విశ్వాసం పెంచింది. ఎన్నికల రోజు ఉదయం నుంచే గ్రామంలో వాతావరణం పండుగలా మారింది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో ఓటు వేయడానికి ముందుకొచ్చారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 7 గంటలకు ఏర్పడిన లైను మధ్యాహ్నం 12 గంటల వరకు తగ్గకుండా కొనసాగాయి. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా గ్రామ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని నిరూపించారు. ఎన్నికల అధికారులు కూడా ఎటువంటి శాంతియుత ఓటింగ్ అరుదుగా జరుగుతుందని చెప్పారు. సాయంత్రం లెక్కింపు ప్రారంభమైన వెంటనే ఆధిక్యం సాధించడం సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత బలం ఏ స్థాయిలో ఉందో స్పష్టమైంది. చివరకి భారీ మెజారిటీతో సర్పంచ్ పదవి కైవసం కావడం గ్రామాన్ని సంబరాల్లో ముంచేసింది. సర్పంచ్‌గా ఎన్నికైన బందెల బాలకిషన్, సుజాత గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. ఈ విజయం నా విజయం కాదు..ఇది కోహెడ ప్రజల విజయం. మీ ఓట్లతో ఇచ్చిన తీర్పు మీ విశ్వాసం ఎంత గొప్పదో ప్రపంచానికి చూపించింది. నేను పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను మీరు నాతో నిలబడండి గ్రామం మొత్తం మార్చేద్దాం అని సర్పంచ్ బందెల బాల కిషన్, సుజాత అన్నారు.

# గులాబ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో చరిత్రాత్మక ఉత్కంఠ

**193-193 ఓట్ల సమానత్వంతో టాస్‌కు వెళ్లిన పోరు.**

**టాస్‌లో గెలిచి సర్పంచ్‌గా రాథోడ్ లక్ష్మీబాయి గోవింద్ రావు.**





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గులాబ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు అపూర్వమైన ఉత్కంఠతో ముగిశాయి. గ్రామ చరిత్రలోనే తొలిసారిగా సర్పంచ్ ఎన్నికల్లో ఇద్దరు ప్రధాన అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో ఎన్నికల ఫలితం తేలకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో జాదవ్ విద్యా సాగర్ మరియు రాథోడ్ గోవింద్ రావు తీవ్రంగా పోటీ పడ్డారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఇద్దరికీ 193%-%193 ఓట్లు రావడంతో గ్రామంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. చివరి ఓటు వరకూ ఉత్కంఠ కొనసాగగా, ఫలితం సమానంగా రావడం ఎన్నికల చరిత్రలో అరుదైన సంఘటనగా నిలిచింది. ఎన్నికల నిబంధనల ప్రకారం టాస్ నిర్వహణ, ఓట్ల సమానత్వం ఏర్పడిన నేపథ్యంలో ఎన్నికల అధికారులు రాష్ట్ర ఎన్నికల నిబంధనల మేరకు టాస్ (చిట్టులు) విధానాన్ని అమలు చేశారు. అధికారుల సమక్షంలో, అభ్యర్థుల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజల మధ్య టాస్ నిర్వహించగా ఉత్కంఠ క్షణాల్లో అదృష్టం రాథోడ్ గోవింద్ రావు కుటుంబానికి కలిసి వచ్చింది. టాస్‌లో విజయం సాధించడంతో రాథోడ్ గోవింద్ రావు భార్య రాథోడ్ లక్ష్మీబాయి గోవింద్ రావు గులాబ్ తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. టాస్ ఫలితం వెలువడిన వెంటనే రాథోడ్ వర్గం మద్దతుదారులు గ్రామ వీధుల్లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. డప్పులు, పటాసులు, పూలమాలలతో సంబరాలు జరుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌ను అభినందించారు. ఉప సర్పంచ్‌గా రాథోడ్ జ్ఞానదేవ్ ఎన్నిక గ్రామపంచాయతీ పాలనలో కీలకమైన ఉప సర్పంచ్ పదవికి రాథోడ్ జ్ఞానదేవ్ ఎన్నికయ్యారు. నూతన సర్పంచ్‌తో కలిసి గ్రామ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని ఆయన తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలనే లక్ష్యం: సర్పంచ్ లక్ష్మీబాయి సర్పంచ్‌గా ఎన్నికైన రాథోడ్ లక్ష్మీబాయి గోవింద్ రావు మాట్లాడుతూ, గులాబ్ తండా గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయను. తండా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, మహిళా సంక్షేమం నా ప్రధాన లక్ష్యాలు. ప్రతి వర్గానికి సమాన న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తాను అని అన్నారు. చరిత్రలో నిలిచే ఎన్నిక ఈ ఎన్నికలు గులాబ్ తండా గ్రామపంచాయతీ చరిత్రలోనే కాదు, బజార్ హత్నూర్ మండలంలోనూ అరుదైన ఉదాహరణగా నిలిచాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఓటర్ల ప్రజాస్వామ్య చైతన్యం, ప్రతి ఓటు విలువ ఎంత ముఖ్యమో ఈ ఎన్నికలు స్పష్టం చేశాయని వారు అభిప్రాయపడ్డారు.

# దుండిగల్ సర్కిల్ లో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు









**ముడుపులు ముట్టజెప్పితే**

**ఎంతటి అక్రమ నిర్మాణమైనా సక్రమమే**

**అక్షర విజేత, దుండిగల్ :-** అనుమతులు లేకుండా ఆకాశహర్మ్యాల నిర్మాణం చేపట్టకూడదని మున్సిపల్ చట్టాలు స్పష్టంగా చెబుతున్నా, కొందరు అధికారులు మాత్రం "అంతస్తుకు ఇంత" అనే దందాలకు తెరతీస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా దుండిగల్ మమారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.భవన నిర్మాణానికి అవసరమైన వరిసరాలు లేకున్నా పరవాలేదన్నట్లుగా, అడిగినంత ముడుపులు సమర్పిస్తే చాలు అనుమతులు మంజూరు చేస్తూ, ఆకాశమే హద్దుగా భారీ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు దుండిగల్ పురపాలక అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా సిగ్నల్ దగ్గర అక్రమ కట్టడాలు జోరుగా కొనసాగుతున్నాయి. స్టిల్ ం 02 అనుమతులు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా స్టిల్ ం 04 అంతస్తుల భవనాలను దర్జాగా నిర్మిస్తున్నారు. గండిమైసమ్మ వుడ్ ల్యాండ్ వెనుకాల స్టిల్ం5 అంతస్తు నిర్మాణం జరుగుతున్నా ఈ అక్రమ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.అదేవిదంగా టెక్ మహీంద్రా సమీపంలో ప్రాంతాల్లో కూడా ఎలాంటి అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రమాదాలకు అవకాశాలున్నాయని ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనం వహించడం వెనుక భారీ ముడుపుల వ్యవహారమే కారణమని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. "ముడుపులు ముట్టజెప్పితే ఎంతటి అక్రమ నిర్మాణమైనా సక్రమమే" అన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడం ఈ ఆరోపణలకు బలమిచ్చేలా మారిందని స్థానిక సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, చట్టంపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా చొరవ చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పేదోడి కల సహకరమే చేసే రీతిలో ఇండ్లు మంజూరు చేసి, ఇవ్వడమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ రెండో వార్డులో ఒంటేరు సరోజన లింగయ్య ఇటీవల మంజూరైన సందర్భంగా గురువారం రోజు ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ రెండో వార్డు వార్డ్ ఆఫీసర్, కృష్ణంరాజు, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చుమోహన్ ,బొచ్చు జెమిని, ఒంటేరు మమత గోపి,మంద శాంతా జీవరత్నం,మంద జోష్ణ జీవన్,జ్యోతి అశోక్, ఒంటేరు సాంబలక్ష్మి,,బొచ్చు శిరీష ఒంటెరు రచన తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను



**అక్షర విజేత ఖమ్మం:-** పెద్ద మునగాల ముల్లగిరి రత్తయ్య ధనమ్మ ల మనుమరాలు ఓనీల వేడుకకు హాజరు అయి చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల మరియమ్మ వెంకటేశ్వర్లు .సోల శ్రీను ముల్లగిరి నవీన్ బైరమ్ బాలరాజు తలారి ప్రేమ్ చందు పరికపల్లి వెంకన్న చాపలమడుగు వెంకన్న అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య నగర్ లో సైడ్ డ్రైనేజీ పనులను చేయించిన కార్పొరేటర్ చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లోని ఏకలవ్య నగర్ కాలనీ నందు సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయించి చెత్త కుప్పలను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

**సర్దార్ పటేల్ స్టేడియంలో 27, 28 లలో డే అండ్ నైట్ మ్యాచులు**

**సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్**

**అసోసియేషన్ అండ్ టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి**





**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బాల్ బాడ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం డిసెంబర్ 27, 28 (శని, ఆదివారం)లలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు. మ్యాచ్ లు లీగ్ అండ్ సూపర్ లీగ్ తరహాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. టీముల నమోదుకు డిసెంబర్ 20 చివరి తేదీ అన్నారు. ప్రతి మ్యాచ్ కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30 వేలు, 2వ బహుమతి రూ.25వేలు, 3వ బాహుమతి రూ.20వేలు, 4వ బహుమతి రూ. 15వేలు, 5వ బహుమతి రూ. 10వేలతో పాటు మెమెంటోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ అభిమానులు, క్రీడాకారులు టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్ టి రామచంద్రరాజు, కో-ఆర్డినేటర్ విజయ్ కలాం, ఇంచార్జ్ డాక్టర్ పులి మధు, ట్రెజరర్ మణిభూషణ చారి, అడ్వైజర్లు శంకరమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ మెంబర్స్ బద్రి శ్రీకాంత్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లను అభినందించిన ఆవుల రాజిరెడ్డి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నూతనంగా ఎన్నికైన సర్పంచులను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూగ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

**దుమ్ము ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు**

**వాటర్ ట్యాంకర్ తో మున్సిపల్ అధికారులు దుమ్ము లేవకుండా నీరు చల్లే విధంగా చూడాలి**

**ఎం సిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



**అక్షర విజేత బెల్లంపల్లి :** ఎం సి పి ఐ యూ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కాంటానుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగిస్తున్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని రోడ్ల పనులు పూర్తికాక బస్సులు బైపాస్ నుండి వెళ్లడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా బెల్లంపల్లి కంట నుండి ఏరియా ఆసుపత్రి వరకు దుమ్ము దులితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడగలరని ఎం సి పి ఐ యు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, ఏం సిపిఐయూ పార్టీ మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, చింటూ, ఆకాష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం



**అక్షర విజేత, హుస్నాబాద్ ప్రతినిధి:** ఎల్కతుర్తి, హుస్నాబాద్ మీదుగా సిద్దిపేట వరకు వెళ్తున్న జాతీయ రహదారి పనుల పురోగతి పై అధికారులతో ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు ఆలస్యం జరుగుతుండడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ సిద్దిపేట మీదుగా పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి లు,కల్వర్టులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# నూతన సర్పంచ్ అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే





**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన బెల్లంపల్లి, నెన్నల్, తాండూర్, కాసిపేట్, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి మండలాల నూతన సర్పంచ్‌లను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రామపంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్‌లకు సూచించారు.తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, ఏడు మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు సన్మానం



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మండల పరిధిలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో గుండాల గ్రామ సర్పంచ్‌గా నక్క బుచ్చిరెడ్డి, 7వ వార్డు సభ్యుడిగా తలారి యాదయ్య (రాజు) ఘన విజయం సాధించిన నేపథ్యంలో వారిని చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి టీం సభ్యులు యాసీన్, విష్ణు, మోసిన్, శ్రీనాథ్ రెడ్డి, జాహేద్‌లు పాల్గొని శాల్వాలు కప్పి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా గొల్లపల్లి సర్పంచ్‌గా లొంక శ్రీనివాస్ గౌడ్, ఖానాపూర్ సర్పంచ్‌గా సింధూర వెంకటేష్, మిర్జాగూడ సర్పంచ్‌గా సుష్మ మల్లేష్, ఆలూరు సర్పంచ్‌గా భాగ్య శేఖర్ గౌడ్, హస్తేపూర్ సర్పంచ్‌గా జ్యోతి భూపాల్‌లను కూడా శాల్వాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ సేవలు మరువలేనివి

టిడబ్ల్యుఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరీబాయి గణేష్, మైల సైదులు.



**అక్షర విజేత షాద్నగర్ :** జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యుజెఎఫ్. తలకొండ పల్లి మండల సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) నాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి వెళ్ళిన టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ శేరీబాయి, మైల సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, తలకొండపల్లి జర్నలిస్టులు శంకర్, తిరుపతయ్య, శ్రీను, అమన్ గల్ విలేకరి శేఖర్ తదితరులు రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి కృష్ణయ్య,రాజేందర్ సతీమణి రమాదేవి, కూతురు జెస్సికా, కుమారులను వారు పరామర్శించారు. రాజేందర్ జర్నలిస్టు వృత్తిలో ఎంతో మెరుగైన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయన సేవలను టిడబ్ల్యుజేఎఫ్ కొనియాడింది. రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక నిర్వహించారని, కల్వకుర్తి నియోజకవర్గంలో అనేకమందికి తలలో నాలుకలా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజేందర్ కుటుంబానికి టిడబ్ల్యుజేఎఫ్ సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. విద్య, వైద్య తదితర విషయాలలో అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధి తదితర విషయాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కూడా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఎంతోమంది నాయకులతో ప్రజాప్రతినిధులతో రాజేందర్ కలిసి పనిచేసిన సందర్భాలు ఉన్నాయని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజేందర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యుజేఎఫ్ తరపున చెక్ ను అందజేశారు.

## రోడ్డు పక్కన చిన్న చిన్న హెూటల్ దుకాణాలను ముందు తవ్వకాలు జరుగుతున్న టోల్గేట్ సిబ్బందులు







**అక్షర విజేత :రఘునాథ్ పల్లిబీ :** రఘునాథ్ పల్లి మండలం వెంకటాయపాలెం గ్రామం లో హైవే పక్కన ఉన్న చిన్న చిన్న టీ దుకాణాలు ముందు జెసిపి తో తవ్వకాలు జరిపారు. తవ్వకాలు ఎందుకు జరుపుతున్నారు. అని అడిగితే మీకు పర్మిషన్ లేదు మీరు ఇక్కడ దుకాణాలను నడపకూడదు అని వాళ్ళు చెబుతున్నారు. నేషనల్ హైవే కి సంబంధించిన అధికారులు గాని ఎవరూ లేరు. డ్రైవర్లు సూపర్వైజర్లు వచ్చి దుకాణాల ముందు ఇలా తవ్వకాలు జరుపుతున్నారు. హెూటల్ ముందుకొచ్చి బెదిరింపులు చేస్తున్నారు. వెంకటాపాలెం గ్రామం లో ముందు ఉన్న ఇండ్లు రోడ్డు కింద పోవడం జరిగింది. వాళ్ల బ్రతుకుతెరువు కోసం టీ షాపులు పెట్టుకొని నివసిస్తున్నారు. వారి ఇండ్లు కూడా రోడ్డు మీదనే ఉంటాయి. రోడ్డు కటింగ్ పోయిన తర్వాత వారి ఇల్లు జాగలు ఉన్నాయి. పార్కింగ్ కోసం పోసిన మట్టిని జెసిబి తో గుంతలు తీశారు. అధికారు లు దీనికి సంబంధించి వెంటనే. చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. టోల్గేట్ లో పనిచేసే సిబ్బందిల మీద వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దేవరకద్ర పిహెచ్ సినీ ఆకస్మిక తనిఖీ ఆరోగ్య

# కేంద్రంలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

మహబూబ్నగర్ జిల్లా

కలెక్టర్ విజయేందిర బోయి







**అక్షర విజేత దేవరకద్ర : -** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. గురువారం దేవరకద్ర మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పి.హెచ్.సి ఆవరణ పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను మెరుగుపర్చాలని ఆమె వైద్యులకు ఆదేశించారు. దేవరకద్ర పి.హెచ్.సి నీ ఒక ఆదర్శ ఆరోగ్య కేంద్రంను మోడల్ పి. హెచ్. సిగా తీర్చిదిద్దాలని వైద్యాధికారులకు ఆదేశించారు. గర్భిణీ మహిళలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, హిమోగ్లోబిన్ శాతం, నెలనెలా జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్ తగ్గితే వచ్చే సమస్యలను వివరించి, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ మహిళలకు కలెక్టర్ సూచించారు. అక్కడున్న వైద్య అధికారి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ చంద్ర తో మాట్లాడి ప్రతి నెల పిహెచ్ సీ. లో జరుగుతున్న డెలివరీల సంఖ్య, ప్రతిరోజు ఎంత మంది అవుట్ పేషెంట్లు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తున్నరూ మందుల కొరత ఎమైనా ఉందా, తదితర వివరాలు వైద్యులను అడిగి తెలుసుకన్నారు. తదనంతరం లేబర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ తో పాటు పిహెచ్.సి. వైద్య అధికారి డా. శరత్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గులాబ్ తాండ నూతన సర్పంచ్‌కు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘన సన్మానం

టాస్ ద్వారా విజయం సాధించిన రాథోడ్ లక్ష్మీబాయి.

ఉప సర్పంచ్‌గా రాథోడ్ జ్ఞానదేవ్ విజయం.



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గులాబ్ తాండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన రాథోడ్ లక్ష్మీబాయి, గోవింద్‌రావ్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబ్ తాండ సర్పంచ్ పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేయగా, ఇద్దరికీ సమానంగా 193%-%193 ఓట్లు రావడం ఎన్నికల్లో ఆసక్తికర మలుపుగా నిలిచింది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు నిర్వహించిన టాస్‌లో రాథోడ్ లక్ష్మీబాయి, గోవింద్‌రావ్ విజేతగా ప్రకటించడంతో గ్రామంలో ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. అనంతరం ఆమె నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచ్ గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని సూచించారు. తాండ ప్రాంత అభివృద్ధికి అవసరమైన తాగునీటి వసతులు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ ప్రజల ఐక్యతతో గులాబ్ తాండను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉందని పేర్కొన్నారు. నూతన సర్పంచ్ రాథోడ్ లక్ష్మీబాయి, గోవింద్‌రావ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో గులాబ్ తాండ గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఉప సర్పంచ్‌గా రాథోడ్ జ్ఞానదేవ్ విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలం

పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్

విజయాలు అధికార పార్టీకి చెంపపెట్టు.

బిఆర్ఎస్ శ్రేణులు చేసిన

పోరాటం ప్రశంసనీయం - మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు. ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ పాలనలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. అదే అభివృద్ధి దిశను కొనసాగించాల్సిన బాధ్యత ఇప్పుడెన్నికైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

## ఉపాధి హామీపై మోడీ దెబ్బ పేదల పొట్టపై కేంద్రం కత్తి!



మహాత్మాగాంధీ ఆశయాల్ని సమాధి చేస్తూన మోడీ సర్కార్

మెదక్ ఎమ్మెల్యే

డా. మైనంపల్లి రోహిత్ రావు



**అక్షర విజేత మెదక్ :** గ్రామీణ పేదల జీవితాలకు భరోసాగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పద్ధతి ప్రకారమైన కుట్రకు పాల్పడుతోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు ఉపాధి కల్పించాలనే మహెూన్నత ఉద్దేశంతో తీసుకొచ్చిన చారిత్రక చట్టాన్ని నామమాత్రంగా మార్చి, ఆత్మను చంపే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కీమ్ పేరు మార్చడమంటే సంస్కరణ కాదని, అది నేరుగా పేదల పొట్ట కొట్టడమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ పిలుపు మేరకు బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఎండను, అధికార అడ్డంకులను లెక్కచేయకుండా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, కూలీలు ఈ నిరసనలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ% మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేవలం ఒక పథకం కాదని, గ్రామీణ భారతానికి జీవనాధారమని, కోట్లాది పేద కుటుంబాలకు ఇది భద్రతా కవచమని పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం ద్వారా దేశవ్యాప్తంగా పేదలకు పని కల్పించి, వలసలను అరికట్టి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసిందని గుర్తు చేశారు. అలాంటి చారిత్రక చట్టాన్ని మోడీ ప్రభుత్వం దశలవారీగా నిర్వీర్యం చేస్తూ, నిధులు కుదిస్తూ, అమలు విధానాన్ని మార్చుతూ పేదల జీవన హక్కును కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు. పేరు మార్పు వెనుక దాగి ఉన్న అసలు ఉద్దేశం పథకాన్ని నీరుగార్చడమేనని అన్నారు. మహాత్మాగాంధీ పేరు ఉన్న చట్టాన్ని తొలగించి 'వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' పేరుతో కొత్త బిల్లును తీసుకురావడం చరిత్రకు చేసిన ద్రోహమని ఎమ్మెల్యే రోహిత్ రావు ఆరోపించారు. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాదని, పేదల హక్కులపై కేంద్రం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. గాంధీజీ ఆశయాలకు, గ్రామ స్వరాజ్య భావనకు విరుద్ధంగా ఈ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం వందశాతం నిధులు కేటాయించిందని, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం ఘోరమైన అన్యాయమని విమర్శించారు. ఇది రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరచడమే కాకుండా, పేదలకు ఉపాధి హక్కును దూరం చేసే కుట్రగా అభివర్ణించారు. ఇప్పటికే నిధుల కొరతతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భారాన్ని భరించలేక ఉపాధి హామీ పనులను నిలిపివేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నిర్వీర్యం చేయడం బీజేపీ ప్రభుత్వ పేదల వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. పనిదినాలు పెంచామని చెప్పుకుంటూ కూలీల సంఖ్యను భారీగా తగ్గించడం, పనులను సీజనల్‌గా పరిమితం చేయడం ద్వారా పేదలను పనిలేకుండా చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయడం వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ప్రస్తుత చట్టం ప్రకారం కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు ఇస్తోందని, అయితే కొత్త బిల్లులో ఈ నిష్పత్తిని పూర్తిగా మార్చి కేంద్రం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇది ఫెడరల్ వ్యవస్థపై దాడి అని, రాష్ట్రాల హక్కులను కాలరాసే చర్య అని అన్నారు. పేదల శ్రమపై రాజకీయ ప్రయోగాలు చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి చెందాయని, చెరువులు, రోడ్లు, కాలువలు, పంటభూములు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేస్తే గ్రామీణ భారతం వెనక్కి నెట్టబడుతుందని హెచ్చరించారు. ఉపాధి హామీ చట్టం పేదలకు కేవలం పని మాత్రమే కాకుండా గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని, దాన్ని నాశనం చేయడం మానవత్వానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ చట్టాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకూలిని ప్రస్తుతం ఉన్న రూ.307 నుంచి కనీసం రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రతి పేద కుటుంబానికి ఉపాధి భద్రత కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరిక స్వరంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్, తొడుపునూరి శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, లింగం, సరాఫ్ యాదగిరి, ప్రభాకర్, నాగరాజు, హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్, బెండేల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ ,సోనియా గాంధీల పై బీజేపీది కక్ష సాధింపు చర్య





జిల్లా కాంగ్రెస్ కమిటీ

అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

**అక్షర విజేత ఖమ్మం:** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు.కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి డిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగ బద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు.అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాపా ఆదినారాయణ,శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కిలారి అనిల్, ఏలూరి రవికుమార్, ఫజల్, విప్లవ కుమార్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జి వి వి ఎల్ నరసింహారావు,ఎదునూ సీతారాములు, ముళ్ళపూడి సీతారాములు, కోసూరి శ్రీనివాస్, బాలాజి నాయక్,లక్ష్మయ్య, లింగాల రవికుమార్, వేల్పుల మురళి, రత్నరాజు, రత్నాకర్,సంపటం నరసింహారావు , జాకీర్ హుస్సేన్, దామా స్వరూప, అన్నపూర్ణ, లక్ష్మీ,సుకన్య, పమ్మి అశోక్, వెన్నపూస సీతారాములు, వసీం,మహమూద్, రాజీవ్ గాంధీ, అన్వేష్ గౌడ్, రాకేష్, దొడ్డా ప్రవీణ్,పత్తికొండ శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్, కొంగర సంగయ్య, ఫరీద్ ఖాద్రిసందీప్, నాగేశ్వరరావు, యశ్వంత్, కే నారాయణ,పుల్లారావు, మంగ, కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

గ్రామాల అభివృద్ధి కొరకు

నూతన సర్పంచ్ లు పనిచేయాలి ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

**అక్షర విజేత బిచ్కుంద :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచ్ లకు కొన్ని సూచనలు చేశారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలు మనపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, పార్టీలను పక్కన పెట్టి, అందరిని కలుపుకొని పోవాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా



పని చేస్తూ వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అని సూచించారు. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఎమ్మెల్యే చెప్పారు. మీకు అందరికి నేను



అండగా ఉంటూ మీ గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని భరోసా ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెత్తంలో గెలిపించినందుకు జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించి పేరు తెచ్చుకోవాలి

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాల

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను

గెలిపించాయి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని

మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు



**అక్షర విజేత: హన్మకొండ :** హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడి కూడా,ఆత్మకూర్ మరియు పరకాల మండలాలకు చెందిన నూతన సర్పంచులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ లు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే ని కలిసిన వారు.....

1)దుర్గంపేట గ్రామ సర్పంచ్ దాసి శ్రీకాంత్ మరియు వార్డ్ మెంబర్లు

2)వెంకటాపురం గ్రామ సర్పంచ్ పంచగిరి రాజు మరియు వార్డు సభ్యులు

3)రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ పెండ్లి లక్ష్మీరాజు మరియు వార్డు సభ్యులు

4)రాయపర్తి గ్రామ సర్పంచ్ తంగేళ్ల రాజా జగత్ ప్రసాద్ మరియు వార్డు సభ్యులు

5)సర్వాపురం గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత మరియు వార్డు సభ్యులు

6)అగ్రంపాడు గ్రామ సర్పంచ్ గంగుల మహేందర్ మరియు వార్డు సభ్యులు

7)అక్కంపేట గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య మరియు వార్డు సభ్యులు

8)గూడెప్పాడు గ్రామ సర్పంచ్ పరికి రమేష్ మరియు వార్డు సభ్యులు

9)పైడిపల్లి గ్రామ సర్పంచ్ బొచ్చు రమేష్ మరియు వార్డు సభ్యులు

10)వెంకటాపురం గ్రామ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు మరియు వార్డు సభ్యులు

11)వేల్లంపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్ మరియు వార్డు సభ్యులు

12)పోచారం గ్రామ సర్పంచ్ పెంతల మధుకర్ మరియు వార్డు సభ్యులు

13)పెద్దాపురం గ్రామ సర్పంచ్ ఎలుకటి రవి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని బలహీనపరుస్తున్న కేంద్రం తెలంగాణ జాగృతి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల పేదల జీవితాల్లో మార్పు రాదని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అన్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో కేంద్ర ప్రభుత్వం దాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వంద రోజుల పనిని 125 రోజులు చేస్తామని చెప్పడం స్వాగతించదగినదేనని, అయితే ప్రస్తుతం ఉన్న వంద రోజుల పని కూడా పూర్తిగా అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు భరించేదని, ఇప్పుడు కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం వల్ల అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయలేని పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పేదలకు ఉపయోగం లేకుండా చేసే చర్యగా అభివర్ణించారు. అనంతరం తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధులు నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్సీ రవీందర్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కవితపై వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గతంలో బీఆర్ఎస్‌పై విమర్శలు చేసిన వ్యక్తి ఈ రోజు కవితపై మాట్లాడటం విడ్డూరమని వ్యాఖ్యానించారు. పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తికి కవితపై మాట్లాడే అర్హత లేదన్నారు. మనోజా గౌడ్ మాట్లాడుతూ, మహిళా నాయకురాలిపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. కవితపై అసభ్య వ్యాఖ్యలు చేయడం మహిళలందరినీ అవమానించడమేనని పేర్కొన్నారు. రవీందర్ రావుపై ఉన్న ఆరోపణలను ఆధారాలతో ప్రజల ముందుకు తీసుకొస్తామని, ఫిబ్రవరి 2న 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా మనుకోటకు వెళ్లి వాస్తవాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెండోసారి సర్పంచ్ గా ఎన్నుకున్న దాతాపూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు ప్రయత్నం చేస్తా

దాతాపూర్ గ్రామ సర్పంచ్ ఎం బల్వంత్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని దాతాపూర్ గ్రామ ప్రజలు రెండోసారి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు అని దాతాపూర్ సర్పంచ్ ఎం బల్వంత్ రెడ్డి అన్నారు. గురువారం దాతాపూర్ గ్రామ సర్పంచ్ బల్వంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తానని అన్నారు. రెండోసారి గ్రామ సర్పంచిగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు.

# మేయర్ ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



**అక్షర విజేత ఖమ్మం:** నగర మేయర్ పునుకొల్లు నీరజను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య కారణాల వల్ల ఇటీవల ఆమెకు సర్జరీ జరుగగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రంగా జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు, గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

రాజీ మార్గమే రాజ మార్గం

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** డిసెంబర్ 21, 2025 (ఆదివారం) న జరిగే జాతీయ మెగా లోక్-అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన చిన్న తప్పులు, అనవసర వివాదాలను పరిష్కరించుకోవడానికి లోక్-అదాలత్ ఒక ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని తెలిపారు.న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడానికి లోక్-అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని అన్నారు. అనవసర గొడవలకు దూరంగా ఉండి, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి




**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్, ఖమ్మంలో టీఎన్జీవోస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కరణ్ సింగ్ వారి మనమడు హేత్విక్ సింగ్ ప్రధమ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు , టీజీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి , టీఎన్జీవోస్ నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ , శ్రీమతిలలిత కుమారి, జి.శ్రీనివాసరావు , కోటపాటి రుక్మా రావు , ఎన్.విజయ మరియు టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో ముద్దం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పర్శ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసమృద్ధులు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. కార్పొరేటర్‌తో పాటు ఆయన మిత్రబృందం శ్రీనివాస్ గుప్తా, ముద్దం ఆనంద్ యాదవ్, బుర్రి యాదగిరి, మన్న వెంకటేష్ యాదవ్ తదితరులు కూడా స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మన్కపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా సి.హెచ్. అనిల్ ఘన విజయం

ఉప సర్పంచ్‌గా రాథోడ్ నితిన్ ఎన్నిక.



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని మన్కపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన సి.హెచ్. అనిల్ ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఆయన సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అనే నినాదాలతో ముందుకు వచ్చిన సి.హెచ్. అనిల్‌కు ఎన్నికల్లో విస్తృత మద్దతు లభించింది. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదల, విద్యా,ఆరోగ్య రంగాల బలోపేతం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకొని పని చేస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా ఉప సర్పంచ్ పదవికి రాథోడ్ నితిన్ విజయం సాధించారు. గ్రామ పాలనలో సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తానని ఉప సర్పంచ్ రాథోడ్ నితిన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో సంబరాల వాతావరణం నెలకొంది. నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఘనంగా అభినందించారు.

## జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనం నాణ్యత పై ఆరా

జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలసి భోజనం రుచి

ఇష్టపూర్వకంగా చదివితేనే మంచి భవిష్యత్తు

మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.





**అక్షర విజేత దేవరకద్ర :** – విద్యార్థుల స్పందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పై జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆరా తీశారు. గురువారం దేవరకద్ర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అక్షయపాత్ర పథకం ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారి చదువు గురించి తెలుసుకున్నారు. ఏవైనా సబ్జెక్టుల్లో ఇబ్బందులు ఉన్నాయా, సాయంత్రం స్నాక్స్ అందుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో జరిగిన చర్చలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా పాఠశాల ప్రహరీ, సైన్స్ ల్యాబ్ సదుపాయాలు లేవని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి నుంచి నుంచి ఉపశమనం

# పొందేందుకు క్రీడలే ప్రధానం

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ

ఉధ్యానవన విశ్వవిద్యాలయం ఉపకులపతి

డాక్టర్.దండా రాజీరెడ్డి




**అక్షర విజేత రాజేంద్రనగర్ :** జీవితంలో ఒడిదుడుకులు సహజమని అలాగే తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలంటే ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలని అందుకు క్రీడల వైపుమొగ్గు చూపాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉధ్యానవన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. దండా రాజీరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యానవన విశ్వవిద్యాలయం పరిధిలోని ఉద్యాన కళాశాల వేదికగా 18,19,వ తేదీల్లో జరిగే యూనివర్సిటీ మొట్టమొదట బోధన,బోధనేతర సిబ్బంది క్రీడలు, సంస్కృతిక, వైజ్ఞానిక పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అలాగే సిబ్బందికి సైతం మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంచే అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, ఉద్యాన పరిశోధన సంస్థలు సంస్థలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగంలో భాగంగా విజయం సాధించాలంటే ఒత్తిడి సహజమేనని, అయితే ఎప్పటికప్పుడు ఆ ఒత్తిడిని జయించే ప్రయత్నాలు కూడా ముఖ్యమేనని డాక్టర్ దండా రాజీరెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట వారంలో ఈ యూనివర్సిటీ స్థాయి పోటీలు కచ్చితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.12 ఆటలు,10 సంస్కృతిక, వైజ్ఞానిక అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. జె.చీనా నాయక్ తెలిపారు. పరిశోధన, బోధనతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాధాన్యత ఇవ్వాలని వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్ సిబ్బందిని కోరారు.పరిశోధన సంచాలకులు డాక్టర్.డి. లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్. ఎం.రాజశేఖర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్. శ్రీనివాసన్, అసోసియేట్ డీన్, డాక్టర్.పి.ప్రశాంత్, ప్రొఫెసర్ పి.సైదయ్య,వీణ జోషి,డాక్టర్ పీతంగౌడ్, పోతురాజు యాదయ్య, చెంచురామయ్య, 124 మంది సిబ్బంది మహిళా, పురుష ఉద్యోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ‘పొగాకు రహిత యువత 3.0’ అవగాహనా సదస్సు




ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎస్ శంకర్..







**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు రసాయనశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక అవగాహనా సదస్సు ఘనంగా జరిగింది.జాతీయ పోషకాహార సంస్థ ఎన్ఐఎన్ విస్తరణ మరియు శిక్షణా విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు డా. ఎస్. శంకర్ నాయక్, డా. పగిడోజు శ్రీను, శశికుమార్, కుమారి శిరీష తదితరులు విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంపై దాని ప్రతికూల ప్రభావాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ముఖ్య అతిథి డా. ఎస్. శంకర్ మాట్లాడుతూ పొగతాగడం గుండెనొప్పి, సంతానలేమి, పిసిఓడీ, ఊబకాయం, బాల వృద్ధాప్యం వంటి జీవనశైలి వ్యాధులకు మూలం. యువతా, మీరు మీ జీవితాన్ని పొగచూరనివ్వద్దు అని హెచ్చరించారు.ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్, విద్యా సమన్వయకర్త శ్రీమతి కె. గీత తదితరులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారు.సదస్సు అనంతరం పోస్టర్లు, చిత్రాల ప్రదర్శన, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఒవిజేతలకు ప్రతిభామూర్తులకు, ఉత్సాహంగా పాల్గొన్న వాలంటీర్లకి టీ-షర్ట్స్ బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు ఉత్పత్తుల వినియోగ నిరోధం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై స్పష్టమైన సందేశం వాలంటీర్లు, విద్యార్థులకు చేరింది.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుత విజయం



విజయాన్ని అందించిన నియోజకవర్గ

ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి







**అక్షర విజేత దేవరకద్ర : –** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలపై గురువారం దేవరకద్రలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ మూడు విడతలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంలో 134 సీట్ల గాను కాంగ్రెస్ పార్టీ 93 స్థానాలు 70% సీట్లు కైవాసం చేసుకుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ 35 సీట్లకు, బీజేపీ 3 సీట్లకే పరిమితమైందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు తిరస్కరించారు. గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు తెలిపారు. గ్రామాలను పార్టీలతో సంబంధం లేకుండా సర్పంచులను అందరిని అభివృద్ధికి సమానంగా ఆదరిస్తానని, అందర్నీ కలుపుకుని గ్రామాల అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పనిచేస్తాం అన్నారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి పోటీ చేసిన ఒంటరి పోరాటం చేసి ఓడిపోయిన సర్పంచులు ఎవరు అధైర్య పడవద్దు, పార్టీలకు అతీతంగా అందరికీ అండగా ఉంటానాని తెలిపారు. కాంగ్రెస్ సర్పంచ్ లతో సమానంగా మిగతా 35 గ్రామాల్లో గెలిచిన సర్పంచులకు ఎమ్మెల్యేగా సహకారం అందిస్తూ, కాంగ్రెస్ సర్పంచులు ఉన్న గ్రామాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం. ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయి జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఉద్ఘదివించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్యే జిఎంఆర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర ఎస్ఐ బి నాగన్న, పోలీస్ సిబ్బందికి, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజలి రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కోన రాజశేఖర్, సర్పంచులు ఊశనప్ప, రాజ్ గౌడ్, ప్రేమ్ కుమార్, భరత్, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిర్నూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా పూసల ప్రియాంక ఎన్నిక



ఉప సర్పంచ్‌గా గొల్లేన రాజేందర్ ఎన్నిక





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన పూసల ప్రియాంక ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజల విశ్వాసం, మద్దతుతో ఆమె సర్పంచ్‌గా ఎన్నికై గిర్నూర్ గ్రామ పాలన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల ప్రచారంలో పూసల ప్రియాంక గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకత్వాన్ని ప్రధాన లక్ష్యాలుగా ముందుకు వెళ్లారు. తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదల, విద్యా,ఆరోగ్య రంగాల బలోపేతం, మహిళల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని ఆమె తెలిపారు. అదే విధంగా ఉప సర్పంచ్ పదవికి గొల్లేన రాజేందర్ విజయం సాధించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గొల్లేన రాజేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిర్నూర్ గ్రామంలో సంబరాల వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్ ప్రియాంక, ఉప సర్పంచ్ గొల్లేన రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# శాంతిదూత ఏసుక్రీస్తు ప్రపంచానికి ఆదర్శం





















## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలనుఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు యావత్ మానవాళికి ఆదర్శమని, సర్వ మానవాళికి శాంతి, ప్రేమ, సహనాల సందేశాన్ని పంచి తన ప్రాణాన్ని సైతం శాంతి కోసం అర్పించిన శాంతిదూత అని క్రైస్తవ సోదరులతో పాటు యావత్ ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేదికపై హర్షధ్వనాల మధ్య సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ జి.టి. కవిరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళికి అందించిన శాంతి సందేశాలను, ఆయన పుట్టుక నేపథ్యాన్ని, విశేషాలను వివరించారు. శత్రువులను సైతం ప్రేమించిన ఏసు ప్రభువు సందేశం నేటికీ ప్రపంచ దేశాలన్నింటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. ఆయన సూక్తులు, ప్రబోధనలు చిరస్మరణీయమని, వాటిని అనుసరించి ప్రతి ఒక్కరూ తమ జీవితాలను శాంతిమయంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బూసా చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఖమ్మం నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, నగర కోశాధికారి కొప్పుల దిలీప్, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు చింతకాయల కృష్ణ, మధిర యూనిట్ అధ్యక్షులు జి శ్రీనివాసరావు,మాజీ నగర కోశాధికారి రమణయాదవ్, హాస్టల్ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజకుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కె లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, సుబ్బమ్మ, కత్తుల రవి,ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, బిట్టా ప్రవీణ్ కుమార్, మోహన్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, రాజు, చంద్రశేఖర్, ఉద్యోగులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిచ్కుంద మండలంలోని గ్రామాలలో నూతన సర్పంచులు

### బిచ్కుంద మండలంలో కాంగ్రెస్-16, బిఆర్ఎస్-4, స్వతంత్ర-2, ఏకగ్రీవం-1 ఆయా స్థానాలలో గెలుపు గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తాం, గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు నూతన సర్పంచులు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గ్రామాలలో జరిగిన రెండవ సాధారణ ఎన్నికల్లో నూతన సర్పంచులు ఎన్నికయ్యారు. మండలంలో కాంగ్రెస్ సర్పంచులు-16, బిఆర్ఎస్-4, స్వతంత్ర-2, ఏకగ్రీవం కాంగ్రెస్-1 అభ్యర్థులు గెలుపొందారు. 1)పత్లాపూర్ పద్మాబాయి కాంగ్రెస్, 2)రాజాపూర్ సాయిలు కాంగ్రెస్, 3)వాజీద్ నగర్ గోపాల్ రెడ్డి కాంగ్రెస్, 4)పుల్కల్ సంతోష్ పటేల్ కాంగ్రెస్, 5)పెద్దదేవాడ శోభ కాంగ్రెస్, 6)మిషన్ కల్లాలి అశోక్ పటేల్ కాంగ్రెస్, 7)గుండె నెమ్లి మోహన్ రెడ్డి కాంగ్రెస్, 8)రాజుల్లా శంకర్ పటేల్ కాంగ్రెస్, 9)హస్గుల్ ఇక్బలున్నిసా బేగం కాంగ్రెస్, 10)కత్గావ్ రాధికా బాయి కాంగ్రెస్, 11)సిర్ సముందర్ వినోద్ బిఆర్ఎస్, 12)పెద్దతక్కడ పల్లి మేకల లక్ష్మి కాంగ్రెస్, 13)ఎల్లారం శేషా భాయి కాంగ్రెస్, 14)శేట్లూర్ కలోజి విట్టల్ రావు కాంగ్రెస్, 15)చిన్న దడ్గి అనసూయ బిఆర్ఎస్, 16)చిన్న దేవాడ సంతోష్ పటేల్ కాంగ్రెస్, 17)గుండె కల్లూర్ సవితా బాయి కాంగ్రెస్, 18)బండ రెంజల్ గొల్ల కవిత బిఆర్ఎస్, 19)మాన్యాపూర్ బలరాం స్వతంత్ర, 20)శాంతాపూర్ కట్ట సంధ్య స్వతంత్ర, 21)పెద్ద దడ్గి గంగామణి కాంగ్రెస్, 22) మెక్కా నవాజ్ కాంగ్రెస్ 23)సీతారాం పల్లి కాంగ్రెస్ ఏకగ్రీవం, ఆయా గ్రామాలలో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు. తమను గెలిపించిన గ్రామ ప్రజలకు, పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

### గ్రామాల అభివృద్ధి కొరకు నూతన సర్పంచ్ లు పనిచేయాలి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు





**అక్షర విజేత బిచ్కుంద :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచ్ లకు కొన్ని సూచనలు చేశారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలు మనపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, పార్టీలను పక్కన పెట్టి, అందరిని కలుపుకొని పోవాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అని సూచించారు. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఎమ్మెల్యే చెప్పారు. మీకు అందరికి నేను అండగా ఉంటూ మీ గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని భరోసా ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెత్తంలో గెలిపించినందుకు జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కాప్రా లోస్వచ్ఛ సర్వేక్షన్ 2025 మిషన్ పరిశుభ్రత మనందరి బాధ్యత







**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్లోని జమ్మిగడ్డ మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలి వద్ద ఒకపక్కన వైన్ షాప్ మరో పక్కన బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా సాంప్రదాయ హొటల్ మరియు ఇతర టిఫిన్ సెంటర్స్ మరియు బస్ స్టాప్ ఉన్న ఈ ప్రాంతంలో మలమూత్ర విసర్జన మరియు చెత్త వేసే ప్రాంతాన్ని గుర్తించి కాప్రా సర్కిల్ శానిటేషన్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్ది ఆ ప్రాంతం ఎప్పుడూ శుభ్రంగా ఉండేట్లు ప్రజలకు అవగాహన కలిగించే విధంగా డిప్యూటీ కమిషనర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎల్బీనగర్ గోపాల్ రావు మరియు కాప్రా సర్కిల్ ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సుదర్శన్ శానిటరీ సూపర్వైజర్ మరియు జవాన్లు సిబ్బందితో ఒక వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి అక్కడ భక్తి భావము పెంపొందించేట్టుగా పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలిసేట్టుగా పూజలు నిర్వహించి భక్తి పాటలు పాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ నినాదాలతో వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు బ్యానర్లతో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక జమ్మిగడ్డ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రహీం వారి అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు వ్యాపారస్తులు దాదాపు 100 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు ఈ సగం సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గోపాల్ రావు వ్యాపారస్తులు మరియు ప్రజలంతా సహకరించి తమ ఇళ్ల నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని మున్సిపల్ ఆటో వారికి.మాత్రమే అందించాలని లేనియెడల చెత్త వేసే వారిపై భారీ పెనాల్టీ విధించబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్ ధర్మేందర్ కృష్ణ ఎస్ ఎఫ్ ఏ అంజలి అరవింద్ ప్రసాద్ లక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులు మాట్లాడితేనే మంచి భవిష్యత్తుగా మారుతుంది

### ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ముగింపు కార్యక్రమంలో ఎం ఈ ఓ బలరాం



**అక్షర విజేత దేవరకద్ర : –** మండల కేంద్రంలో స్థానిక వనరుల కేంద్రం నందు ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా »» Listening to Children 2025" కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి. బాలరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పిల్లల అభిప్రాయాలు, అవసరాలు, హక్కులు, వారి భవిష్యత్తు అభివృద్ధిపై చర్చిస్తూ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోనీ వివిధ ఉన్నత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, స్పెషల్ ఆఫీసర్ బాలమణి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావులు హాజరై విద్యార్థులకు తమ ఆశీస్సులు అందించారు. వారు పిల్లల హక్కులు, రక్షణ, నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు తమ భావాలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్ లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన సెంట్రల్ రైల్వే కమీషనర్



**అక్షర విజేత వెంకటాపూర్ ( రామప్ప):–** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం రోజున సెంట్రల్ రైల్వే సీనియర్ కమీషనర్(ట ఆర్ పి ఏఫ్) సిహెచ్ చిత్రేష్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రాలు బహుకరించారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు, పోలీస్ పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# మూడోరోజూ లాభాల్లోనే..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సూచీలు కదంతొక్కాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 597.67 పాయింట్లు అందుకొని 80,845.75 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 181.10 పాయింట్లు అందుకొని 24,457.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూపు షేర్లు క్రమంగా కోలుకుంటున్నాయి. స్టాక్ మార్కెట్లో లిట్కస్టైన 11 సంస్థల్లో ఏడు కంపెనీలు లాభాల్లో ముగిశాయి. వీటితోపాటు ఎయిర్‌టెల్, ఐటీసీ, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, కొటక్ మహీంద్రాలు నష్టపోయాయి.

# అప్రిలియా ఆర్ఎస్ 457 ధర పెంపు




స్పోర్ట్స్ బైక్ అప్రిలియా ఆర్ఎస్ 457 ధరను రూ.10 వేలు పెంచుతున్నట్లు పియాజియో వెహికల్ సంస్థ ప్రకటించింది. పెరిగిన ధరలు జనవరి నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటాలియన్ పియాజియో గ్రూపునకు చెందిన బ్రాండే అప్రిలియా. ప్రస్తుతం ఈ స్పోర్ట్స్ బైకు రూ.4.2 లక్షల ప్రారంభ ధరతో లభిస్తున్నది.

# జహీరాబాద్ నిమ్జ్‌లో ప్యూర్ ఈవీ ప్లాంట్

## రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్‌లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రీ తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్‌తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్‌సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# కొనసాగుతున్న రుపీ పతనం




దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుఫీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది.

### యూపీఐ లైట్ పరిమితి 5 వేలకు పెంపు

ముంబై, డిసెంబర్ 4: యూపీఐ లైట్‌కు సంబంధించి ఆర్థిక లావాదేవీలు జరిపేవారికి రిజర్వుబ్యాంక్ శుభవార్తను అందించింది. యూపీఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.500 నుంచి రూ.1,000కి సవరించింది. ఎలాంటి పిన్ నంబర్ లేకుండానే ఆఫ్‌లైన్‌లో మొబైల్ ద్వారా లావాదేవీలు జరిపేందుకుగాను ఆర్బీఐ గతంలోనే లైట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవల కోసం యూపీఐ లైట్ వ్యాలెట్‌ను నగదు ఉంచాల్సి ఉంటుంది.

# యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్

## లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్‌బీఐ




యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.


# వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.

# అమెరికా-చైనా టెక్ వార్

**ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం**
**సెమీకండక్టర్ ఇండస్ట్రీలో ఆధిపత్య పోరు**
**చిప్ తయారీ రంగం కేంద్రంగా పరస్పర ఆంక్షలు**
**ట్రంప్ రాకముందే రాజుకున్న మంటలు**



అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్‌ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్‌పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్‌లున్నాయి. కాగా, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్‌మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

### చైనా ప్రతీకార చర్యలు

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమొని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్‌ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడిపోయినట్టైంది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్‌ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్‌లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి.

### ట్రంప్ రాకముందే..

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

### భారత్‌కు లాభమేనా?

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్‌కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్‌సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్‌పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్‌కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్‌ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్‌లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది.

# ఉమ్మడి ఖాతాలతో బోలెడు లాభాలు

## జాయింట్ అకౌంట్లతో ప్రయోజనాలు ఇవే



ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అయ్యింది. చదువు, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా అన్ని అవసరాలకు కీలకంగా మారింది. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా జరగడానికి బ్యాంకు ఖ్షాతా చాలా అవసరం. సాధారణంగా ఒకరికి ఒక ఖ్షాతా ఉంటుంది. అయితే ఇద్దరు, అంతకంటే ఎక్కువ మందికి కలిపి బ్యాంకులు జాయింట్ ఖాతాను కూడా అందజేస్తాయి. దీన్నే ఉమ్మడి ఖాతా అని కూడా పిలుస్తారు. ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్సడ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖ్షాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా దేశంలోని పౌరులతో కలిసి ఉమ్మడి ఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రత కోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు. ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆ సమస్య పరిష్కారమయ్యే వరకూ ఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖ్షాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగా బ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి. ఖాతాను ఎవరు నిర్వహించాలో తెలిపే ఆపరేషన్ మోడ్ ను ఎంచుకోవాలి. ఆ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ఖాతాలో కనీస డిపాజిట్ చేయాలి. అనంతరం మీ ఉమ్మడి ఖాతా అమల్లోకి వస్తుంది. ఉమ్మడి ఖాతాలో సభ్యులందరూ సమష్టిగా నిర్ణయం తీసుకోవచ్చు. ఇవి వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తాయి. డబ్బు ఆదా చేయడానికి ఉపయోగంగా ఉంటాయి. ఇద్దరి వ్యక్తుల మధ్య నిధులను బదిలీ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఉమ్మడి పెట్టుబడులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను చాలా సులభంగా నిర్వర్తించగలం. కుటుంబంలోని సభ్యులందరూ కలిసి తీసుకుంటే కుటుంబ ఆర్థిక వ్యవహారాలను చాలా సలువుగా ట్రాక్ చేయగలిగే అవకాశం కలుగుతుంది.


# మరో సంచలనానికి సిద్ధమవుతున్న ముఖేష్

## అంబానీ కేవలం రూ.14,999 జియో ఎలక్ట్రిక్ స్కూటర్




భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. పర్యావరణ హితం పట్ల అవగాహన పెగుతుండటంతో ల రికార్డు అమ్మకాలు పెరగుతున్నాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్, లేదా ఎలక్ట్రిక్ కార్ లేదా త్రీవీలర్ లేదా ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు, ప్రజలు బ్యాటరీతో నడిచే వాహనాలను విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ 2027 నాటికి 35-40 శాతం వద్ద వృద్ధి చెందుతుందని అంచనా. 2025 నాటికి భారతదేశంలో విక్రయాల వాల్యూమ్‌లు 3-4 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు నిపుణులు. ప్రస్తుతం, భారతీయ మార్కెట్ ద్విచక్ర వాహనం, త్రీ-వీలర్ సెగ్మెంట్‌పై దృష్టి సారించింది. ఇది వాహన మార్కెట్లో 80 శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయంలో కంపెనీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీకి చెందిన జియో కంపెనీ అత్యాధునిక చౌక ఎలక్ట్రిక్ టూ వీలర్‌ను తీసుకువచ్చేందుకు సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అదీ కూడా రూ.14,999 ధరకు ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. జియో తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారత్ మార్కెట్‌లో విడుదల చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇది భారత మార్కెట్లో విప్లవాత్మక మార్పులకు సిద్ధమవుతోంది. ఈ స్కూటర్ ధర తోపాటు వాహన ఫీచర్లు, ఆన్‌లైన్ బుకింగ్ ప్రాసెస్‌తో సహా ఇతర సమాచారం మొత్తం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. జియో ప్రారంభంలో అందించిన చౌకైన ఫోన్ మాదిరి, స్కూటర్‌ను సైతం సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కూటర్ ఆర్థికంగా మాత్రమే కాకుండా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై పూర్తిస్థాయి అధికారిక ప్రకటన రావల్సి ఉంది. జియో ఎలక్ట్రిక్ స్కూటర్‌లో అనేక ఆకర్షణీయమైన ఫీచర్స్ ఉంటాయంటున్నారు. దీనికి శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటారును అమర్చారని, ఇది అధిక వేగంతో దూసుకుపోవడానికి సహాయపడుతుందంటున్నారు. అంతే కాకుండా, జియో స్కూటర్‌లో లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. ఇది ఒక్కసారి ఛార్జ్‌పై సుమారు 75 నుంచి 100 కి.మీల పరిధి వరకు ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ నగరాల్లో రోజువారీ ప్రయాణానికి అనువుగా ఉంటుందని భావిస్తున్నారట. జియో ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 14,999 మొదలుకుని రూ. 17,000 మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్‌లతో పోలిస్తే జియో స్కూటర్ ధర చాలా తక్కువగా ఉండనుందని సోషల్ మీడియా వార్తలు గుప్పుమన్నాయి. ఈ సరసమైన ధర కారణంగా, ఈ స్కూటర్ ఆర్థికంగా మాత్రమే కాకుండా అత్యాధునిక సాంకేతికతనుఈ స్కూటర్ యువ కస్టమర్లకు, మొదటిసారి స్కూటర్ కొనుగోలు చేయాలనుకునేవారికి సదవకాశంగా భావిస్తున్నారు. ఈ స్కూటర్ గనక మార్కెట్‌లోకి వస్తే, మిగతా కంపెనీలకు గట్టి పోటీ ఇస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జియో స్కూటర్‌ను బుక్ చేసుకోవడానికి ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందంటూ వార్తలు వచ్చాయి. నమోదు ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయడం లేదని వైరల్ అవుతున్న ప్రకటనలో పేర్కొన్నారు. విజయవంతమైన రిజిస్ట్రేషన్ తర్వాత, కస్టమర్‌లు తమ స్కూటర్‌ను డెలివరీ చేయడానికి సమీపంలోని జియో స్టోర్‌లో చూపించగలిగే రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వడం జరుగుతుంది. ఈ జియో ఎలక్ట్రిక్ స్కూటర్ 2025 లో మార్కెట్‌లో విడుదల చేయవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు సంబంధించి జియో కంపెనీ ఎలాంటి అధికారిక తేదీని ప్రకటించలేదు. అధికారిక సమాచారం అందుబాటులోకి వచ్చిన వెంటనే కస్టమర్‌లకు దీనిపై అప్‌డేట్ రావచ్చు..!!

# భోజరాజుగారి కొలువు



కాశీమజిలీల్లో ప్రస్తుతం సప్తమిత్ర చరిత్రలో ఉన్నాం. కాళిదాస మహాకవి రచించిన మేఘసందేశంలోని యక్షుడు కూడా ఒక ప్రధాన పాత్రగా.. ఏడుగురు మిత్రుల మధ్య ఈ కథ నడుస్తుంది. కాళిదాసు, భోజరాజు కూడా ఇందులో ఉంటారు. ఏడుగురు మిత్రులలో ఇద్దరు తప్ప మిగిలినవారు భోజరాజు ఆస్థానానికి వచ్చారు. భోజరాజుగారి కొలువుకూటంలో విద్వాంసుల సభ మొదలైంది. కాశీనుంచి వచ్చిన ఏడుగురు మిత్రులలో.. కుచుమార, గోనర్దీయ, చారాయణ, సువర్ణనాభ, గోణికాపుత్రులు అనే ఐదుగురూ ఒకవైపు కూర్చున్నారు. మరోపక్క కాళిదాసుతోపాటుగా దండి, భవభూతి, శంకరుడు మొదలైన వారందరూ ఆసీనులయ్యారు. కుచుమారుడు పైకిలేచి.. "మహారాజా! మేమంతా కాశీలో గురుకులవాసం చేసి వచ్చాం. మీ సంస్థాన పండితుల ప్రఖ్యాతిని విని వారితో ప్రసంగించడానికి వచ్చాం. మా ప్రతిభ చూసి, మాకు కూడా మీ కొలువులో తగిన స్థానాలు లభిస్తాయనే ఉద్దేశంతో ఉన్నాం. మాలో ఎవరితోనైనా సరే.. కాళిదాసుగారు వాదం చేస్తే బాగుండునని మా కోరిక" అన్నాడు.

### అందుకు శంకరుడు..

"బాబూ! మీ మాటలు గర్వభూయిష్టంగా ఉన్నాయి. కాళిదాసుగారిని మించిన పండితుడు ఈ ఆస్థానంలో లేడు. ఆయనతో వాదించాలంటే మధ్యవర్తి ఉండాలి. దానికి బ్రహ్మయో, బ్రహ్మపత్ని అయిన సరస్వతియో దిగిరావాల్సి ఉంటుంది. మీకోసం అంతపని చేయడం సాధ్యం కాదు కనుక, వేరెవరితో అయినా వాదం కోరుకోండి" అని సలహా చెప్పాడు. కుచుమారుడు మొదలైనవారంతా అందుకు ఒప్పుకొన్నారు. ఇతర పండితులతో చాలా ప్రసంగాలు జరిగాయి. వారిలో అనేకమందికి బిరుదులు, కానుకలు వేనవేలుగా లభించాయి. సభ ముగిసిన తరువాత భోజరాజు.. గోనర్దీయుడు, కుచుమారులను ఉద్దేశించి.. "ఆనాడు నేను మిమ్మల్ని పురందరపురంలో కలుసుకున్నాను. ఆనాడు సరస్వతి సమక్షంలో మీ ప్రతిభను ప్రత్యక్షంగా చూశాను" అని పలికాడు. ఆ మాటలతో మిత్రులందరూ ఒక్కసారి ఆశ్చర్యంతో భోజరాజుకేసి తేరిపార చూశారు.

### అప్పుడు సువర్ణనాభుడు పైకిలేచి, భోజరాజుతో..

"మహారాజా! దయచేసి మాకు మీతో ఏకాంత సమావేశానికి అవకాశం ఇప్పించండి. మేము మా గోడు కొంత చెప్పుకోవాల్సి ఉంది" అని కోరాడు. భోజరాజు అందుకు సమ్మతించాడు. ఐదుగురు మిత్రులతోపాటు, కాళిదాసు మాత్రమే అక్కడ ఉన్నారు. అప్పుడు చారాయణుడు ఇలా చెప్పాడు. "మహారాజా! నేను ఇక్కడికి సమీప అరణ్యంలో ఒక సిద్ధుణ్ని చూశాను. ఆయనకు వన్యమృగాలను ఐకమత్యంగా కలిసిమెలిసి బతికేలా చేయడం వచ్చు. ఇంకా అనేక విద్యలు వచ్చు. ఆయన నాకు గురూపదేశం చేసే సమయంలో కుత్రపన్ని భైరవుడనే దుర్మార్గుడు ఆయన తల పగులకొట్టాడు. నా నెత్తిమీద ఆకుపసరు పూసి నన్ను ముందుగా గాడిదను, తరువాత మేకను చేశాడు!". "ఆ.. భైరవుడా! వాడే మా మహారాణిని ఎత్తుకుపోయాడు" అని భోజరాజు ఆవేశపడ్డాడు. "ఆ సంగతి కూడా వస్తుంది ప్రభూ! చనిపోయిన సిద్ధుని విద్యలన్నీ మా కుచుమారునికి దైవవశాన పట్టుబడ్డాయి. ఇక మా గోనర్దీయుడు ఒక బ్రహ్మరాక్షసుని కారణంగా విద్యలు సాధించి, చిన్న రాజ్యానికి రాజయ్యాడు" అని చెప్పి కూర్చున్నాడు చారాయణుడు. అప్పుడు సువర్ణనాభుడు పైకి లేచాడు. "నిజానికి మేం ఏడుగురం మిత్రులం ప్రభూ! కాశీలో చదువు ముగించుకుని, వేర్వేరు ప్రాంతాలనుంచి ధారానగరానికి వస్తున్నాం. దారిమధ్యలో నాకొక యక్షకాంత పరిచయమైంది. ఆమెను వివాహం చేసుకుని, సంగీతసభలు నిర్వహించి.. నేను పొట్ట పోషించుకుంటున్నాను. నా భార్యకు అక్క బావలున్నారు. నా తోడల్లుడైన యక్షుడు మరెవరో కాదు.. మన కాళిదాసుగారి మేఘసందేశంలోని యక్షుడే!" అని చెప్పి కూర్చున్నాడు. భోజరాజు ఒకసారి తలతిప్పి కాళిదాసువైపు గౌరవ పురస్సరంగా చూశాడు.

### అప్పుడు గోణికాపుత్రుడు..

"ఆ యక్షుణ్ని మొదటిసారి చూసింది మా దత్తకుడు ప్రభూ! వాడే మొట్టమొదటగా ఈ ధారానగరానికి వచ్చాడు. అతని తరువాత నేను వచ్చాను. తమ కుమారుడైన చిత్రసేనుడికి చారుమతిని కూర్చినవాణ్ని నేనే. ఇంతకూ మా దత్తకుడు ఏమైపోయాడో తెలియలేదు. యక్షుని శాపం వల్లనే అతని రూపం మారిందని తరువాత తెలియవచ్చింది. ప్రస్తుతం చారుమతిగా మీ చిత్రసేనుల వారి భోగకాంతగా ఉన్నది మా దత్తకుడు అవునో కాదో.. తమరే తేల్చాలి. ముందుగా యక్షుణ్ని రక్షించాల్సి ఉంది. అలాగే మా దత్తకుడికి కాబోయే ఇల్లాలిని, నేను పెళ్లాడాలనుకున్న అమ్మాయిని వెంటపెట్టుకుని, ఈ నగరానికి వచ్చాను. వాళ్లిద్దరూ ఏమయ్యారో కూడా తెలియరావడం లేదు. దీనిని మీరే కనిపెట్టాలి" అని వేడుకున్నాడు. తరువాతి విన్నపం గోనర్దీయుడు వినిపించాడు. "ప్రభూ! మీకు మార్గమధ్యంలో సాయం చేసిన ఘోటకముఖుడు మా మిత్రుడే. అతను ఏమయ్యాడో తెలియకుండా ఉంది. అతణ్ని కూడా మీరు రక్షించాలి. భైరవుణ్ని పట్టుకుని, యక్షుడేమయ్యాడో ఆరాతీస్తే తప్ప అసలు విషయం బయటపడదు!"...వారి విన్నపాలు విన్న తరువాత భోజమహారాజు.. "ఇదంతా తేలికగా జరిగే వ్యవహారం కాదు. మరో రెండుమూడు రోజులలో భైరవుడి ప్రదర్శన జరగనున్నది. ఆనాటికి వాడిపని చెబుతాం. అప్పటివరకు మీరు విశ్రాంతి తీసుకోండి" అని చెప్పి ఆనాటికి సభ చాలించాడు.

### మరునాడు పొద్దుటిపూట..

ఐదుగురు మిత్రులూ ఒక ఇంటి చావడిలో కూర్చుని ఉన్నారు. అక్కడికొక ఎడ్లబండి వచ్చి ఆగింది. దానిలోంచి ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు దిగారు. మిత్రులందరూ వెళ్లి ఆ వచ్చినవాణ్ని కౌగిలించుకున్నారు. అతనే ఘోటకముఖుడు. ఆ స్త్రీలు లోనికి వెళ్లారు. కుశల ప్రశ్నలు పూర్తయ్యాక ఘోటకముఖుడు తన కథనిలా చెప్పాడు. "ఆనాడు నేను భోజరాజుగారికి తన ఇల్లాలిని చెరబట్టినవాణ్ని చూపించడానికి ఏకశిలానగరం వెళుతుంటే, దారిమధ్యలో వాడే ఎదురుపడ్డాడు. భోజరాజుగారిని ఒక మేకగా మార్చివేశాడు. నా మీదికి కుక్కలను ఉసిగొల్పాడు. నేను వాటినుంచి తప్పించుకోవడానికి పరుగుపెట్టాను. కొంతదూరం నన్ను తరిమిన తరువాత ఆ కుక్కలు ఏమయ్యాయో తెలియదు. నేను మళ్లీ అడవి మధ్యలో దిక్కుతోచక నిలబడ్డాను. అటువంటి సమయంలో నాకొక ఆడగుర్రం కనిపించింది. నాకు గుర్రపు స్వారీ వచ్చు కనుక, నేను దానిపై ఎక్కి పశ్చిమోత్తర దిశగా వెళ్లడానికి ప్రయత్నించాను. కానీ దారితప్పాను. ఆ గుర్రం నన్ను అడవిలో ఒక విచిత్రమైన ప్రదేశానికి తీసుకుపోయింది. అక్కడొక కుటీరం కనిపించింది. అందులో మనుషులు ఉంటారని తలచి తలుపు తట్టాను. అది దగ్గరికి వేసి ఉంది. ఎవరి అలికిడి కనిపించలేదు. లోపలికి ప్రవేశించాను. స్వల్పంగా సామగ్రి ఉంది. తిన్నగా పెరటిలోకి పోయాను. అక్కడొక నుయ్యి ఉంది. నీళ్లు తోడుకుని, కడుపునిండా తాగాను. మళ్లీ లోపలికి వచ్చి పరిశీలించగా ఆ గుడిసెలో ఒక గదిమాత్రం తాళం వేసి ఉండటాన్ని గమనించాను. ఈవలికి వచ్చాను. నేను ఎక్కి వచ్చిన గుర్రం అక్కడే ఉంది. నేను దానికి కృతజ్ఞతా సూచకంగా మెడ నిమురుతూ లక్షణాలు పరిశీలించసాగాను. దాని మెడలో ఏదో తాయెత్తు కట్టి ఉండటం చూసి, దానిని లాగి వేశాను. నా కళ్లెదురుగానే ఆ గుర్రం ఒక వృద్ధ స్త్రీగా మారిపోయింది.

### నేను ఆశ్చర్యపడుతూ..

"అవ్వా! ఎవరు నువ్వు? ఎందుకిలా గుర్రంలా మారిపోయావు?" అని ప్రశ్నించాను. అప్పుడామె ఇలా చెప్పింది. "బాబూ! ఈ కుటీరం నాదే. మేము సారస్వత బ్రాహ్మణులం. నా భర్తతో కలిసి ఇక్కడ చాలాకాలం కాపురం చేశాను. నా పేరు రాధ. నా పుత్రిక పేరు మిత్రవింద. నా భర్త మరణానంతరం నేను ఆ బాలికను ప్రాణంలా చూసుకుంటూ వచ్చాను".

### అని అంతవరకూ చెప్పి..

"రా నాయనా! లోపలికి వెళదాం. నీకు వంట చేస్తాను. ఎన్నాళ్లయిందో కమ్మని భోజనం చేసి. ఈలోపుగా నువ్వు స్నానం చెయ్యి. భోజనం చేస్తుండగా మిగిలిన కథ చెబుతాను" అన్నది. నేను అలాగే చేశాను. ఆమె వంట చేస్తుండగా ఆమెతో కొంత సంభాషించాను. ఇందాకా తాళంపెట్టిన గదిలోంచి ఆమె కావాల్సిన వస్తువులన్నీ తీసుకువచ్చి.. అరగంట వ్యవధిలో అనేక రుచులతో భోజనం తయారుచేసింది. నాకు పెరటిలో భోజనం వడ్డించింది. కథ వినేటప్పుడు నా ఏకాగ్రతకు భంగం రాకుండా.. ఆమె వడ్డన చేసేటప్పుడు నా ఆకలికి ఏ మాత్రమూ అడ్డంకి లేకుండా తరువాతి కథ ఇలా చెప్పింది. "నా కూతురికి పన్నెండేళ్ల వయస్సున్నప్పుడు.. ఒకనాటి రాత్రి పెద్ద వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. మెరుపులు మెరుస్తున్నాయి. ఆ మెరుపుల వెలుగులో గుర్రమెక్కి ఒక రాజపురుషుడు మా తలుపు తట్టాడు. 'అమ్మా! ఈ రాత్రి మీ ఇంట ఉండవచ్చా? బయట చలితీవ్రత ఎక్కువగా ఉంది. వాన పడేలా ఉంది' అని కోరాడు. నేను అంగీకరించి లోనికి ఆహ్వానించాను. అతనికి వంటచేసి పెట్టాను. నిద్రించడానికి మంచమిచ్చాను.

### తెల్లవారిన తరువాత అరుగుమీద కూర్చుని..

'అమ్మా! నిన్ను మరువను. నువ్వు ఒంటరిగా ఈ అరణ్యంలో ఉండటానికి కారణం ఏమిటి? నీకు పిల్లలెందరు?' అని ప్రశ్నించాడు. అప్పుడు నా కూతురిని లోపలినుంచి పిలిచాను. కొద్దిసేపు దాని అందాన్ని చూసి, అతను మైమరిచిపోయినట్లు కనిపించాడు. 'ఉన్న ఊరు, కన్నతల్లి ఒక్కలాంటివి అని చెబుతారు కదా బాబూ! అయినా మాకిక్కడ ఏ లోటూ లేదు. మాకు చాలా పశువులున్నాయి. కావాల్సినంత పచ్చిక ఉంది. మాకు సరిపడేంత ధాన్యం ఫలిస్తుంది. ఇంక ఇది నా కూతురు.. పేరు మిత్రవింద. దీనికి త్వరలో పెళ్లిచేయాలి' అని చెప్పాను. ఇంతలో గుర్రాలమీద పలువురు రాజభటులు వచ్చారు. 'జయము జయము మహారాజా!' అని అతనికి వందనం చేశారు. అప్పుడు విచారించగా ఆయన వరాహ ద్వీపాధిపతి అని తెలిసింది. అతను తన పరివారం వెనుక వెళ్లడానికి ఇష్టంలేక నాలుగురోజులపాటు ఇక్కడే ఉండిపోయాడు. ఐదోరోజున నా కూతురిని గాంధర్వవిధిని వివాహమాడాడు. నన్నుకూడా తనతోపాటు తమ ద్వీపానికి రమ్మని కోరాడు. కానీ నేను అంగీకరించలేదు. అప్పుడతను.. 'ఏ అవసరం వచ్చినా మమ్మల్ని మరిచిపోవద్దు' అని చెప్పి నా కూతురిని తీసుకుని వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఒంటరిగానే ఉంటున్నాను. ఒకనాడు ఇక్కడికో తాంత్రికుడు వచ్చాడు. అతని దగ్గర చాలా పశువులున్నాయి. వాటితోపాటు క్రూరమృగాలు ఉన్నాయి. నేనతనికి అడ్డం వెళ్లాను. 'బాబూ! నీ మృగాలు మా పశువులను బెదిరిస్తున్నాయి. కాస్త దూరంగా తోలుకువెళ్లు' అని కోరాను.

### అందుకతడు కన్నెర్ర చేస్తూ..

'ఈ అడవిపై నాకు అధికారం ఉంది. నా ఇష్టం వచ్చినచోట నా మృగాలను తిప్పుకొంటాను' అన్నాడు. 'ఈ అడవిపై నీకు అధికారం ఉందని నువ్వు చెబితే.. నీ పశువులపై, మృగాలపై నాకు అధికారం ఉందని నేను చెబితే నీకు కోపం వస్తుందేమో! భగవంతుడి సృష్టి అందరికీ సమానం కదా!' అని నేను చెప్పేసరికి అతనికి పెద్ద కోపం వచ్చింది. నా నెత్తిపై ఏదో పసరుపూసి నన్నొక గుర్రంగా చేశాడు. ఆ తరువాత జరిగినవన్నీ స్వప్నప్రాయంగా ఉన్నాయి. ఇంతకాలానికి నువ్వు నాకు శాపవిమోచనం కలిగించావు. నా ఇంటికి మళ్లీ నేను నేనుగా తిరిగివచ్చాను. నీకు ఏం కోరినా ఇవ్వాలని ఉంది".. అని ముసలమ్మ పలికిన మాటలు విని నాకు ఆశ్చర్యం కలిగించాయి. "అవ్వా! పేదదానివి. ఈ కీకారణ్యంలో ఉన్నదానివి. నువ్వు నాకేం ఇవ్వగలవు?" అని అడిగాను.

### అందుకామె..

"బాబూ! నా దగ్గర కుబేరుని వద్దకూడా లేని ధనరాశులు ఉన్నాయి. ఇందాక మా కొట్టుగదిలోంచి వంటసామాన్లు తీసుకొచ్చాను కదా.. అలాగే నువ్వేం కోరినా తేగలను!" అని చెప్పింది. నాకు ఆశ్చర్యం వేసింది. "అవ్వా! ఈ సంగతి మరెవ్వరికీ చెప్పబోకు. నిన్ను దోచుకోగలరు" అన్నాను. "బాబూ! నువ్వు ప్రాణదాతవు కనుక నీకు, అల్లుడు కనుక ఆ మహారాజుకు చెప్పాను. ఈ సంగతులు నా కూతురికి కూడా సరిగా తెలియవు" అన్నది అవ్వ. ఘోటకముఖుడు తన కథను ఇంకా కొనసాగించాడు.

---

## ఈ ఆహారాలను రోజూ తింటే చాలు
# మీ ఎముకలు ఉక్కులా మారుతాయి

పూర్వం మన పెద్దలు క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాలను తినేవారు. అందుకనే వారు వయస్సు మీద పడినప్పటికీ దృఢంగా ఉండేవారు. ఎంతో కష్టమైన పనులను సైతం వృద్ధాప్యంలో అవలీలగా చేసేవారు. అయితే శారీరకంగా దృఢంగా ఉండేందుకు కావల్సిన మినరల్స్‌లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలో క్యాల్షియం ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తుంది. కనుక క్యాల్షియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. ఈ ఆహారాల వల్ల మనకు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడంతోపాటు విటమిన్ డి కూడా అందేలా చూసుకోవాలి. దీంతో మన శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

### అంజీర్ పండ్లు..

క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లను రోజూ రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. రోజుకు ఒక కప్పు అంజీర్ పండ్లను తింటే సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం హైబీపీని నియంత్రిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచ బయట పడవచ్చు.

### నారింజ పండ్లు..

ఒక పెద్ద నారింజ పండును తినడం వల్ల మనకు సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంద. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల విటమిన్ డి ని కూడా పొందవచ్చు. దీంతో శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. అలాగే సార్డైన్ అనే చేపలను 120 గ్రాముల మేర తింటే దాదాపుగా 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటి ద్వారా విటమిన్ బి12 ను కూడా పొందవచ్చు. ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.


### బెండకాయలు, బాదంపప్పు..

బెండకాయల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఒక కప్పు బెండకాయలను తింటే సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను పొందవచ్చు. అలాగే బెండకాయల ద్వారా మనకు విటమిన్ బి6, ఫోలేట్ లభిస్తాయి. ఆరోగ్యానికి బాదంపప్పు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ 30 గ్రాముల మేర బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బాదంపప్పును రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. దీంతో క్యాల్షియంను సమృద్ధిగా పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి.



---

# భయం భయంగా..భాన్‌గఢ్ చూసొద్దామా!






పగలంతా ఆ రాతికోట బంగారు వన్నెలో వెలిగిపోతూ దర్శనమిస్తుంది. చీకటి పడేకొద్దీ దడపుట్టిస్తుంది. లేని ధైర్యం కూడదీసుకున్నా.. అనుమానం పెనుభూతమై వెంటాడుతుంది. దీనికితోడు ఓ నవ్వు లీలగా పలకరిస్తుంది. పట్టించుకుంటే ఫర్వాలేదు! భ్రమ అనుకొని అక్కడే ఉండిపోతేనే సమస్య!! తొలుత వినసొంపుగా అనిపించిన నవ్వు.. అంతలోనే వికటాట్టహాసంగా మారిపోతుంది. ఆ భయహాసానికి మువ్వల సవ్వడి కోరస్ పాడుతుంది. చుట్టూ ఎవరూ ఉండరు.. చీకటి తప్ప! ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే ఇలాంటి అనుభవం రాజస్థాన్‌లోని భాన్‌గఢ్ కోటకు వచ్చినవాళ్లకు తప్పకుండా కలుగుతుందని కొందరు చెబుతారు! దెయ్యాలు ఉన్నాయా? లేదా? ఎప్పటికీ తెమలని ప్రశ్న. ఉన్నాయని నమ్మేవారు వాటిని చూశామని బలంగా చెప్పలేరు! లేవని వాదించేవాళ్లు దెయ్యాల దిబ్బగా పేరున్న చోట్లకు నిర్భయంగా వెళ్లిన దాఖలాలూ తక్కువే! ఈ తర్కవితర్కాలు పక్కనపెడితే.. ప్రతికూల శక్తులకు నెలవుగా ఉన్న ప్రాంతాలు ఇప్పుడు పేరుమోసిన పర్యాటక కేంద్రాలుగా అలరారుతున్నాయి. అక్కడున్నది దెయ్యమా, మన భ్రమా పక్కనపెడితే.. అచ్చోటికి వెళ్లినవాళ్లకు హారర్ సినిమా ఒంటరిగా చూసిన అనుభూతి కలుగుతుంది. గుంపుగా వెళ్లినా.. దిక్కులు చూస్తూ, బిక్కుబిక్కుమంటూ కాలాన్ని భారంగా గడుతుపుతుంటారు. అలా ఉత్సాహంగా వెళ్లి, భయంగా కాలక్షేపం చేసే నెలవుల్లో భాన్‌గఢ్‌లోని రత్నావతి కోట ఒకటి. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో ఉంటుంది భాన్‌గఢ్. పట్టపగలు వేలమంది మనసులు దోచుకునే భాన్‌గడ్ అందాలు.. రాత్రయ్యిందంటే అంతమందినీ భయపెడుతుంటాయి. దీనికి నిదర్శనంగా కోట ప్రాంగణంలో పురావస్తుశాఖ ఏర్పాటు చేసిన సూచిక కనిపిస్తుంది. 'సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాత కోటలోకి ప్రవేశం నిషిద్ధం. అలా కాకుండా ఎవరైనా కోటలోకి ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఆ ప్రకటన సారాంశం. 15వ శతాబ్దానికి చెందిన ఈ కోటలో.. రాజప్రాసాదాలు, ఆలయాలు, మండువా లోగిళ్లు, భారీ ద్వారాలు, ఈత కొలనులు, మంచినీళ్ల బావులు ఇలా ఎన్నో అద్భుతాలు దాగున్నాయి. వీటన్నిటినీ తేరిపారా చూసి సాయంత్రానికి పర్యాటకులు తిరుగు ప్రయాణం అవుతారు. అక్కడ ఉండటానికి మాత్రం నిబంధనలు ఒప్పుకోవు. అందుకు కారణం రత్నావతి నవ్వు అని చెబుతుంటారు స్థానికులు. మొఘల్ చక్రవర్తి అక్బర్ సేనాధిపతి మాన్‌సింగ్ సోదరుడు మాధోసింగ్ అధీనంలో ఉండేది భాన్‌గఢ్ కోట. మొఘలుల ప్రాభవం తగ్గాక భాన్‌గఢ్ కోటపై శత్రురాజుల కన్నుపడింది. అదే కోటలో రత్నావతి అనే అపురూప సౌందర్యరాశి ఉండేది. ఒకసారి భాన్‌గఢ్‌కు వచ్చిన ఓ మాంత్రికుడు అనుకోకుండా రత్నావతిని చూశాడట. ఆమె అందానికి పరవశుడై, రత్నావతిని తన వశం చేసుకోవాలని అనుకుంటాడు. ఇందుకోసం మంత్రించిన అత్తరును ఆమెపై చల్లాలని భావిస్తాడు. అది గ్రహించిన రత్నావతి ఆ అత్తరు సీసాను బండకేసి బాదడంతో.. బండ పగిలి రాళ్లన్నీ మాంత్రికుడిపై పడ్డాయట. తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు.. రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట. నాటి నుంచి ఆ కోట నిర్మానుష్యంగా మారిపోయింది. బలవన్మరణానికి పాల్పడిన రత్నావతి సహా మిగిలిన మహిళలంతా ఆత్మలుగా ఆ కోటలోనే నేటికీ సంచరిస్తున్నారని స్థానికుల మాట! ఇప్పటికీ రాత్రిపూట ఆ కోటలో వింత శబ్దాలు, నవ్వులు వినిపిస్తాయని నమ్మకంగా చెబుతారు. ఐదు దశాబ్దాల కిందట రాత్రిపూట కోటలోకి కొందరు ప్రవేశించారనీ, తర్వాత కొన్నాళ్లకు వాళ్లంతా రకరకాల కారణాలతో మృత్యువాతపడ్డారని అంటుంటారు! ఇందులో నిజమెంతో ఆ రత్నావతికే తెలియాలి!! ఈ చరిత్రంతా పక్కనపెడితే.. రాజస్థాన్ పర్యాటక సిగలో భాన్‌గఢ్ వజ్రపు తునకలా మెరిసిపోతుంటుంది. రోజూ వందలమంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. వారాంతాల్లో ఈ సంఖ్య వేలు దాటుతుంది. పొద్దంతా కోటలో దర్జాగా విహరిస్తారు. సాయంత్రాలు.. హోటల్ గది నుంచి కోటవైపు భయం భయంగా చూస్తుంటారు. ఆ క్షణం వాళ్ల మనసులో కలిగిన భావాలను చిలువలు పలువలు చేసి తమవారితో కథలుగా పంచుకుంటారు. ఇంతకీ ఈ భయం గొలిపే పర్యాటక కేంద్రం భాన్‌గఢ్‌కు ఎలా వెళ్లాలనే కదా! ఈ కోట రాజస్థాన్ రాజధాని జైపూర్ నుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. డిసెంబర్‌లో భాన్‌గఢ్ విహారం పసందుగా ఉంటుంది!

### తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు..

రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట.

---

# అవిశ్వాస తీర్మానంలో ఓడిన ఫ్రాన్స్ ప్రధాని వ్యతిరేకంగా 331 మంది ఓటేశారు



పారిస్: ఫ్రాన్స్ ప్రధాని మైఖేల్ బార్నియర్ కు చుక్కెదురైంది. జాతీయ పార్లమెంట్‌లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఆయన ఓడిపోయారు. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. అతివాద, వామపక్ష నేతలందరూ బార్నియర్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. బడ్జెట్ కేటాయింపులపై మొదలైన రగడ.. ప్రధాని పీఠానికే ఎసరుపెట్టింది. సోషల్ సెక్యూర్టీ బడ్జెట్ ప్లాన్ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 49.3 ద్వారా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసంలో ఓడిన ప్రధాని బార్నియర్.. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నడపనున్నారు. మాజీ ప్రధాని గాబ్రియల్ అటల్ కూడా ఇలాగే తమ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించే వీలు ఉండదు. అయితే అధ్యక్షుడు మాక్రన్ కొత్త ప్రధానిని నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి మాత్రం ప్రత్యేకమైన డెడ్‌లైన్ ఏదీ లేదు. 24 గంటల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షుడు మాక్రన్ తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేని కారణంగా.. కొత్త ప్రధాని ఎన్నిక సంక్లిష్టంగానే మారనున్నది. కొత్త ప్రధాని ఎవరు అవుతారన్న దానిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సైనిక శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్న్ పేరు వినిపిస్తున్నది. సెంట్రిస్టు మోడెమ్ పార్టీ నేత ఫ్రాంకోయిస్ బేరౌ పేరు కూడా ప్రస్తావనలో ఉన్నది. వామపక్ష ఎన్‌ఎఫ్‌పీ కూటమి మాత్రం ఆర్థికవేత్త లూసి కాస్టెట్స్ పేరును ప్రస్తావిస్తున్నది. దేశాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల కాస్టెట్స్ పేర్కొన్నారు.

# 5జీ నెట్‌వర్క్ వాడేవారికి భారీ షాక్.. కొత్త సంవత్సరంలో పెరగనున్న భారం




2026లో మీ మొబైల్ మెయింటెనెన్స్ ఖర్చులు పెరగనున్నాయి. 5జీ వాడేవారిపై మరింత భారం పడనుంది. వచ్చే ఏడాదిలో రీచార్జ్ ధరలను భారీగా పెంచనున్న కంపెనీలు.. 5జీ నెట్‌వర్క్‌ను అన్ని ప్రాంతాలకు విస్తరించే చర్యలు చేపడుతున్నాయి. దీంతో 5జీ వాడేవారికి షాక్ తగలనుంది. మరికొద్ది రోజుల్లో కొత్త ఏడాది రాబోతుంది. న్యూ ఇయర్ కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం వస్తుందంటే.. ఆర్థికంగా మనల్ని ప్రభావితం చేసే అనేక మార్పులు చోటుచేసుకుంటూ ఉంటాయి. కొన్ని కొత్త నిర్ణయాలను సంస్థలు అమల్లోకి తెస్తూ ఉంటాయి. అందులో భాగంగా 2026లో టెలికాం రంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కొన్ని నిర్ణయాలు మొబైల్ వినియోగదారులకు గుడ్‌న్యూస్ కాగా.. మరికొన్ని బ్యాడ్ అని చెప్పవచ్చు. రీఛార్జ్ ధరల పెంపు నుంచి శాటిలైట్ ఇంటర్నెట్ వరకు 2026లో రానున్న నూతన మార్పులు ఏంటో ఇప్పుడు చూద్దాం.

### రీఛార్జ్ ధరలు పెంపు

2024లో జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా రీఛార్జ్ ధరలను భారీగా పెంచాయి. రెండేళ్ల కాలపరిమితితో వాటిని పెంచాయి. ఇప్పుడు ఆ సమయం ముగియడంతో 2026లో మరోసారి పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. వచ్చే ఏడాది 20 శాతం వరకు రీఛార్జ్ ధరలను పెంచనున్నాయని తెలుస్తోంది. రానున్న సంవత్సరంలో 4జీ, 5జీ రీఛార్జ్ ప్లాన్లలో 16 నుంచి 20 శాతం వరకు రీఛార్జ్ ధరల పెంపు ఉండొచ్చని మార్కెట్ వర్గాల అంచనా. 5జీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు టెలికాం కంపెనీలకు అదనపు ఆదాయం కావాల్సి ఉంది. అందువల్ల రీఛార్జ్ ధరలు పెరిగే అవకాశముంది.

### ఉచిత 5జీ డేటా కట్

5జీ విస్తరణ సమయంలో చాలా కంపెనీలు అన్‌లిమిటెడ్ 5జీ డేటాను అందించాయి. ఇప్పటికే కంపెనీలు వాటిని తొలగించి 5జీ డేటా ప్లాన్లకు అధిక ఛార్జీలు వసూలు చేస్తాయి. రానున్న ఏడాదిలో 5జీ నెట్‌వర్క్ ప్రీమియం సేవగా మారనుంది. హై స్పీడ్ డేటాను యాక్సెస్ చేసే ఖర్చును కంపెనీలు కొత్త ఏడాదిలో పెంచనున్నాయి.

### శాటిలైట్ ఇంటర్నెట్

ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ కంపెనీ 2026లో ఇండియాలో శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను ప్రారంభించనుంది. ఇప్పటికే ప్రభుత్వం నుంచి అనుమతులన్నీ లభించాయి. ప్రభుత్వం నుంచి స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం వేచి చూస్తోంది. ఇంటర్నెట్ సౌకర్యం లేని అత్యంత మారుమూల ప్రాంతాల్లో స్టార్ లింక్ సేవలు అందించనుంది.

### బీఎస్ఎన్ఎల్ 5జీ నెట్‌వర్క్

దేశవ్యాప్తంగా ఈ ఏడాది 4జీ నెట్‌వర్క్‌ను విస్తరణను పూర్తి చేసిన బీఎస్ఎన్ఎల్.. వచ్చే ఏడాది 5జీ విస్తరణను అధికారికంగా ప్రారంభించనుంది. ప్రస్తుతం ఉన్న 4జీ పరికరాలు 5జీకి సిద్ధంగా ఉన్నాయి. దీంతో వాటిని 5జీ సేవలకు త్వరలో పరీక్షించనుంది.

# ట్రంప్ బెదిరింపుల మధ్య, బ్రిక్స్ బాధ్యతలు చేపట్టబోతున్న భారత్.. అమెరికాకు నిద్రలేమి రాత్రులే..!




అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి, సుంకాల బెదిరింపుల మధ్య, బ్రిక్స్ అమెరికా వ్యతిరేక కూటమిగా ఎదగకుండా నిరోధించడం భారతదేశానికి అతిపెద్ద సవాలు. బహుపాక్షిక సహకారం, అభివృద్ధి, సంభాషణలకు సానుకూల ప్రత్యామ్నాయంగా సమూహాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కృషి చేస్తుంది. రాబోయే కాలం భారతదేశానికి దౌత్యపరమైన అగ్ని పరీక్షగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు, ప్రపంచ వాణిజ్యంపై పెరుగుతున్న ఒత్తిళ్ల మధ్య, బ్రిక్స్ అధ్యక్ష పదవి ఇప్పుడు భారతదేశానికి దక్కింది. బ్రెజిల్ నుండి భారతదేశానికి ఈ బాధ్యత బదిలీ అయ్యింది. ఇది కేవలం అధికారిక పరివర్తన మాత్రమే కాదు, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో బలమైన రాజకీయ, వ్యూహాత్మక సంకేతం కూడా. జనవరి 1న భారతదేశం అధికారికంగా బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపట్టనుంది. బ్రిక్స్ అధ్యక్ష పదవి బదిలీ చిహ్నాల ద్వారా బలమైన సందేశాన్ని అందించింది. 2024లో రష్యా నుండి అందుకున్న ఉక్కు సుత్తి తర్వాత, బ్రెజిల్ అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్ నుండి రీసైకిల్ చేసిన కలపతో తయారు చేసిన సుత్తిని భారతదేశానికి బహూకరించింది. బ్రెజిల్‌కు చెందిన బ్రిక్స్ ప్రతినిధి మౌరిసియో లిరియో మాట్లాడుతూ, ఈ చిహ్నం స్థిరమైన అభివృద్ధి, భాగస్వామ్యాల బలం, భారతదేశ నాయకత్వంపై విశ్వాసాన్ని సూచిస్తుందని అన్నారు. డిసెంబర్ 11%-%12 తేదీలలో బ్రెసిలియాలో జరిగిన బ్రిక్స్ షెర్పాస్ సమావేశం, కేవలం ప్రతీకాత్మక అంశాలపై కాకుండా, నిర్దిష్ట పురోగతిని సమీక్షించడంపై దృష్టి సారించింది. 2025 వరకు బ్రెజిల్ అధ్యక్ష పదవిలో సాధించిన విజయాలను 11 సభ్య దేశాల ప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా మాట్లాడుతూ, బ్రిక్స్ ఔచిత్యాన్ని ఇకపై కేవలం దౌత్య ప్రకటనల ద్వారా కొలవలేమని, సాధారణ ప్రజల జీవితాలపై దాని నిజమైన ప్రభావం ద్వారా ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ బృందం నిర్దిష్ట ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. బ్రెజిల్ తన అధ్యక్ష పదవిలో బ్రిక్స్ స్థిరమైన అభివృద్ధి, సమ్మిళిత వృద్ధిపై దృష్టి సారించింది. జూలైలో జరిగిన రియో ??డి జనీరో సమ్మిట్‌లో మూడు కీలక కార్యక్రమాలపై ప్రధాన దృష్టి సారించారు. కృత్రిమ మేధస్సు కోసం పాలనా చట్రంపై ఒప్పందం, వాతావరణ మార్పులు, సామాజికంగా సంక్రమించే వ్యాధుల నిర్మూలనకు భాగస్వామ్య దేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. బ్రిక్స్ రంగానికి వ్యతిరేకంగా సుంకాల బెదిరింపుల మధ్య బ్రెజిల్ అధ్యక్ష పదవి వచ్చింది. ట్రంప్ యంత్రాంగం %ఖూ% డాలర్‌ను బలహీనపరుస్తోందని ఆరోపించింది. సభ్య దేశాలపై 100 శాతం వరకు సుంకాలను విధిస్తామని బెదిరించింది. భారతదేశం, బ్రెజిల్ రెండూ ట్రంప్ దూకుడు వాణిజ్య విధానాలకు లక్ష్యంగా ఉన్నాయి. ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ వాణిజ్యం, దౌత్యంలో అనిశ్చితిని పెంచిన సమయంలో భారతదేశ 2026 అధ్యక్ష పదవి ఇప్పుడు ప్రారంభమవుతుంది. భారతదేశం తన బ్రిక్స్ అధ్యక్ష పదవి వశ్యత, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం వంటి ప్రధాన సూత్రాలపై ఆధారపడి ఉంటుందని సూచించింది. మరీ ముఖ్యంగా వాతావరణం మార్పులు, కృత్రిమ మేధస్సు, శాస్త్రీయ సహకారం, అభివృద్ధి ఆర్థిక సహాయం వంటి అంశాలపై భారతదేశం ఇప్పటికే ప్రారంభించిన చొరవలను ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. ఈ రంగాలలో భారతదేశం పాత్ర బ్రిక్స్‌కు మాత్రమే కాకుండా మారుతున్న అమెరికా విధానాల మధ్య ప్రపంచ సమతుల్యతను కాపాడుకోవడంలో కూడా కీలకమైనదిగా పరిగణించబడుతుంది. ట్రంప్ ఒత్తిడి, సుంకాల బెదిరింపుల మధ్య, బ్రిక్స్ అమెరికా వ్యతిరేక కూటమిగా ఎదగకుండా నిరోధించడం భారతదేశానికి అతిపెద్ద సవాలు. బహుపాక్షిక సహకారం, అభివృద్ధి, సంభాషణలకు సానుకూల ప్రత్యామ్నాయంగా సమూహాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కృషి చేస్తుంది. రాబోయే కాలం భారతదేశానికి దౌత్యపరమైన అగ్ని పరీక్షగా నిరూపించవచ్చు.

# ఇల్లు, పెళ్లి కోసం పీఎఫ్ నుంచి ఎంత డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు? రూల్స్ ఏం చెబుతున్నాయంటే..?














పీఎఫ్ ఖాతా నుండి డబ్బులు విత్‌డ్రా చేసుకునే విధానంపై అనేక సందేహాలున్నాయి. వైద్య చికిత్స, ఇల్లు కొనడం/నిర్మించడం, వివాహం లేదా పిల్లల విద్య వంటి వివిధ అవసరాలకు ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు? పీఎఫ్ విత్‌డ్రా నిబంధనలు, షరతులు ఏమిటి? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతా నుండి డబ్బులు విత్‌డ్రా చేసుకునే విషయంలో ఉద్యోగుల్లో ఎప్పుడూ డౌట్స్ ఉంటాయి. ఏ అవసరానికి ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు? విత్‌డ్రా రూల్స్ ఏంటి? అనే విషయాల్లో కొంత గందరగోళం ఉంటుంది. ముఖ్యంగా వైద్య చికిత్స, ఇల్లు కొనడం లేదా మరమ్మత్తు చేయడం, వివాహం లేదా పిల్లల విద్య కోసం పీఎఫ్ నుంచి ఎంత విత్‌డ్రా చేసుకోవచ్చు అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

**1 / 5**

ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి.. ఒక ఉద్యోగి ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి %ూఖీ% ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవాలని కోరుకుంటే, కొన్ని షరతులపై డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మొదటి షరతు ఏమిటంటే, ఉద్యోగి మునుపటి ఉద్యోగంతో సహా కనీసం 5 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తి చేసి ఉండాలి. ఉపసంహరణ మొత్తం విషయానికి వస్తే ఉద్యోగి, యజమాని మొత్తం సహకారాన్ని, దానిపై వచ్చే వడ్డీని లేదా ఇంటి ఖర్చును, ఏది తక్కువైతే అది ఉపసంహరించుకోవచ్చు. ఉద్యోగి ఇల్లు నిర్మించడానికి నిధులు కోరితే మొత్తం %ూఖీ% బ్యాలెన్స్‌లో 90 శాతం వరకు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంది.

**2 / 5**

వైద్య అత్యవసర పరిస్థితి కోసం.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితిలో ఉద్యోగి, వారి జీవిత భాగస్వామి, పిల్లలు లేదా తల్లిదండ్రులు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుంటే %ూఖీ% నిధులను ఉపసంహరించుకోవచ్చు. ఉపసంహరణకు అందుబాటులో ఉన్న మొత్తం ఉద్యోగి సహకారం, దానిపై సంపాదించిన వడ్డీకి సమానం లేదా ఆరు నెలల ప్రాథమిక జీతం, కరవు భత్యం, ఏది తక్కువైతే అది. ముఖ్యంగా ఈ షరతు కింద ఉపసంహరణకు ఉద్యోగి తన ఉద్యోగ సమయంలో కనీస సేవా కాలాన్ని పూర్తి చేయవలసిన అవసరం లేదు.

**3 / 5**

వివాహం కోసం.. ఒక ఉద్యోగి తన సొంత వివాహం, తన పిల్లల వివాహం లేదా తన తోబుట్టువుల వివాహం కోసం తన %ూఖీ% నుండి డబ్బును ఉపసంహరించుకునే అవకాశం ఉంది. ఈ పరిస్థితులలో డబ్బును ఉపసంహరించుకోగలిగితే, ఉద్యోగి కనీసం 12 నెలల సర్వీస్ పూర్తి చేసి ఉండాలి.

**4 / 5**

దీనికి ముందు 7 సంవత్సరాల సర్వీస్ తర్వాత ఉపసంహరణకు అనుమతి ఉంది. ఉపసంహరణకు అందుబాటులో ఉన్న మొత్తం ఎంప్లాయి, ఎంప్లాయర్ కాంట్రిబ్యూషన్‌తో సమానంగా ఉంటుంది.

# దడ పుట్టిస్తున్న వెండి.. ధరలతో బంగారమే బేజార్!



దడ పుట్టిస్తున్న వెండి ధర. వెండి మాతల్లి జిగేళ్ల ముందు పసిడి కూడా బేజారైపోతోంది. ఆల్రెడీ కొన్నవాళ్లకు ఖుషీలు. కొనాలనుకునేవాళ్లకు మాత్రం ఫికర్లే. లక్షదాటి, 2 లక్షలు దాటి మరో పాతికవేలు దూసుకెళ్లి ర్యాపిడ్ మోడ్‌లో టాప్‌గేర్‌లో నడుస్తోంది వెండి. ఇవాల్టికివ్వాళ కిలో వెండి ధర ఎంతో తెలుసా? అక్షరాలా 2 లక్షల 24 వేలు. ఇవాళారేపూ గోల్డ్‌రేట్లు కొండెక్కి, పట్టుకోండి చూద్దాం అని ఊరిస్తున్నాయి. మిడిల్‌క్లాసోడి నెక్స్ట్ ఛాన్స్ ఏంటంటే, ఇంకేంటి వెండి ఒక్కటేగా? ఏదైనా పండక్కో, శుభకార్యానికో, సెలబ్రేషన్‌కో కొనుక్కోవాలంటే వెండివైపే ఆశగా చూస్తున్నాడు సగటు కస్టమర్. కానీ.. ఆ వెండి కూడా అంత ఈజీగా దొరకనంటోంది. వెండి ధరల ట్రెండ్ ఎలా ఉందో ఒక్కసారి పాతికేళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లి రేట్లు తెలుసుకుందాం పదండి2000వ సంవత్సరంలో వెండి కిలో ధర రూ. 7,900. 2004లో పదివేల మార్క్ క్రాస్ చేసి 11,770కి చేరింది. 2010లో 27,255 రూపాయలైంది. ఏడాదిలోనే రెండింతలు పెరిగి 2011లో 56,900కి చేరింది. మళ్లీ కిందిచూపులు చూసి తగ్గుతూ మళ్లీ పెరుగుతూ.. 2024 నాటికి లక్ష మార్క్‌ను టచ్ చేసింది వెండి కిలో ధర. కట్‌చేస్తే, 2025లో వెండి ధర ఆకాశమే హద్దు అంటోంది. ఏడాదిలో రెండింతలు పెరిగి 2 లక్షల రూపాయల మార్కును దాటేసింది. జూన్‌లో లక్షా 14 వేలున్న కిలో వెండి ధర, జూలైలో అక్షరాలా లక్షా పాతికను టచ్ చేసింది. ఒక్క డిసెంబర్ నెల్లోనే దాదాపు 30 వేలు పెరిగి పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది వెండి. మంగళవారం 4000 తగ్గినట్టే తగ్గి, ఆ వెంటనే ఒరిజినల్ స్పీడ్‌కొచ్చేసింది. నిన్న ఒక్కరోజే ఏకంగా 11 వేలు పెరిగి, ఆల్ టైమ్ హైకి చేరుకుంది. గురువారం తర్వాత బులియన్ లెక్క తేలేసరికి, మళ్లీ రెండు వేలు పెరిగి.. లక్షా 24 వేల దగ్గర ఆగింది వెండి కిలో ధర. వెండి మాయాబజార్ సంగతేంటో అర్థం కాక బులియన్ స్పెషలిస్టులే బుర్ర గోక్కుంటున్న పరిస్థితి. మొదట్లో వెండి మీద ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఎగబడ్డారు. సిల్వర్ ఎక్స్‌ఛేంజ్ ట్రేడ్‌లో డిజిటల్ పెట్టుబడులు కూడా వెల్లువెత్తాయి. వెండిని పెట్టుబడి మార్గంగా భావించని కొందరైతే ప్లాన్‌బీ వైపు చూస్తున్నారు. లాంగ్‌రన్‌లో లాభాలొస్తాయన్న గ్యారంటీ లేకపోవడంతో.. వెండి వైపు చూడ్డం లేదు. అటు.. డొమెస్టిక్ యూజర్లు ఇంట్లో ఉండే పాత వెండిని బైటికి తీస్తున్నారు. వెండి చెంబులు, గిన్నెలు, కంచాలు, పూజా సామాగ్రి.. దేన్నీ ఉపేక్షించడం లేదు. 80 శాతం ధర వచ్చినా చాలంటూ తెగనమ్ముకోడానికి సిద్ధమౌతున్నారు కన్జ్యూమర్లు. అటు, కొత్త వెండి వస్తువులు కొనాలనుకునే వాళ్లను ఒక ఫ్లాష్‌బ్యాక్ భయపెడుతోంది. 2011 తర్వాత ఒక్క ఏడాదిలోనే డబుల్ ధమాకా కొట్టి రెండింతలైన వెండి.. ఆ తర్వాత ధమాల్న పడిపోయింది. తేరుకోడానికి పదేళ్లు పట్టింది. 2025 కూడా అటువంటి సర్‌ప్రైజ్‌నే ఇవ్వబోతోందా? లక్ష దాటి రెండులక్షలైన వెండి.. 2026లో దభేల్న లక్షకు పడిపోతుందా? ఏదైతేనేం.. వెండి ధర సగటు వినియోగదారుడితో దోబూచులాడుతోంది.

# బంగారం ధర ఎంత ఉంటుందో తెలుసా..? అసలు విషయం తెలిస్తే షాకే..




బంగారం ధరలు బ్రేకులు లేకుండా దూసుకపోతున్నాయి. కరెన్సీ విలువ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, బ్యాంకుల కొనుగోళ్లు వంటివి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు. ఇది పెట్టుబడిదారులకు లాభం చేకూర్చినా, సామాన్యులకు మాత్రం పెనుభారంగా మారుతుంది. 2026 నాటికి తులం బంగారం రూ. 2 లక్షలకు చేరుకుంటుందా..? అనేది తెలుసుకుందాం.. బంగారం ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. బంగారం ధరలు చూసి బాబోయ్ అనుకుంటున్న వారికి.. రాబోయే రోజుల్లో మరింత షాక్ తగిలేలా ఉంది. 2025లోనే రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు.. 2026 నాటికి తులం రూ. 2 లక్షల మార్కును తాకవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం మార్కెట్‌ను పర్యవేక్షించే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ సీఈఓ డేవిడ్ టైట్ పసిడి ధరలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు విపరీతంగా పెరగబోతున్నాయని, అది భారత మార్కెట్‌పై కూడా భారీ ప్రభావం చూపుతుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో 10 గ్రాముల బంగారం సుమారు రూ. 1.35 లక్షల వద్ద ఉంది. వచ్చే ఏడాది నాటికి ఇది రూ. 1.90 లక్షల నుండి రూ. 1.92 లక్షలకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు. ప్రస్తుతం ప్రపంచమార్కెట్‌లో ఔన్సు బంగారం 4,333 డాలర్లుగా ఉంది. ఇది రానున్న రోజుల్లో 6వేలకు చేరుకుంటుందని ఆయన అంచనా వేశారు.

### ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?

బంగారం ధర పెరగడానికి కేవలం పెళ్లిళ్ల సీజన్ మాత్రమే కారణం కాదు, దీని వెనుక కొన్ని బలమైన ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కరెన్సీల విలువ తగ్గడం: ప్రపంచవ్యాప్తంగా కరెన్సీల విలువ తగ్గుతుండటంతో అందరూ బంగారాన్ని ఒక సురక్షితమైన పెట్టుబడిగా చూస్తున్నారు దేశాల మధ్య గొడవలు: వివిధ దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య యుద్ధాల వల్ల ఆర్థిక అనిశ్చితి నెలకొంది. బ్యాంకుల కొనుగోళ్లు: ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద బ్యాంకులు తమ దగ్గర బంగారం నిల్వలను భారీగా పెంచుకుంటున్నాయి. అగ్రరాజ్యాల అప్పులు: అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు భారీ అప్పుల్లో ఉండటం కూడా బంగారం ధర పెరగడానికి ఒక కారణం. పెట్టుబడిదారులకు పండగే.. కొనుగోలుదారులకు భారమే బంగారం ధరలు ఇలాగే పెరుగుతూ పోతే, ఇప్పటికే బంగారం కొని పెట్టుకున్న వారికి అది భారీ లాభాలను తెచ్చిపెడుతుంది. కానీ ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మాత్రం ఇది పెను భారంగా మారనుంది. రల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనాలే నిజమైతే, భవిష్యత్తులో బంగారం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

# వెండి ఉన్నవారికి గుడ్ న్యూస్.. బంగారంతో పాటే సిల్వర్ ఆభరణాలపై కూడా..




ఇప్పటివరకు బ్యాంకుల్లో బంగారాన్ని మాత్రమే తాకట్టు పెట్టి లోన్స్ తీసుకునేవారు. కానీ ఇప్పుడు వెండిపై కూడా లోన్స్ తీసుకోవచ్చు. దీనికి సంబంధించి ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. కస్టమర్లకు అధిక లబ్ధి, ఆలస్యమైతే పరిహారం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఈ కొత్త పాలసీ తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన మరిన్ని విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. భారతీయులకు బంగారం ఎంత సెంటిమెంటో, వెండి కూడా అంతే ముఖ్యం. ఇంట్లో పూజ సామాగ్రి నుంచి ఆభరణాల వరకు వెండి వినియోగం ఎక్కువే. అయితే అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టు పెట్టినంత సులభంగా వెండిని బ్యాంకుల ద్వారా నగదుగా మార్చుకోవడం ఇప్పటివరకు సాధ్యపడలేదు. ఈ లోటును భర్తీ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెండిని కూడా అధికారిక పూచీకత్తుగా గుర్తిస్తూ సరికొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.

### ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు

ఆర్బీఐ నియమాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న కమర్షియల్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, %చీదీఖీజ%లలో ఒకే విధమైన పారదర్శక విధానం అందుబాటులోకి వస్తుంది. రుణం తీసుకోవాలనుకునే వారు తాకట్టు పెట్టే వెండి, బంగారం విషయంలో %=దీ×% స్పష్టమైన నిబంధనలు విధించింది. కేవలం ఆభరణాలు లేదా నాణేల రూపంలో ఉన్న లోహాలను మాత్రమే అంగీకరిస్తారు. బిస్కెట్లు, కడ్డీలు, %జుఖీ%లు లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్లపై రుణాలు ఇవ్వరు. బంగారు ఆభరణాలు 1 కిలో వరకు, నాణేలు గరిష్టంగా 50 గ్రాములు. వెండి ఆభరణాలు 10 కిలోల వరకు, నాణేలు గరిష్టంగా 500 గ్రాములు తాకట్టు పెట్టొచ్చు.

### ఎంత రుణం లభిస్తుంది?

మీ దగ్గర ఉన్న వెండి విలువలో ఎంత శాతం రుణం ఇస్తారనేది మీరు తీసుకునే మొత్తంపై ఆధారపడి ఉంటుంది:

**రూ. 2.5 లక్షల వరకు 85శాతం వరకు లోన్ ఇస్తారు.**

**రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు 80శాతం రుణం ఇస్తారు.**

**రూ. 5 లక్షలకు మించిన రుణాలకు 75 శాతం రుణం ఇస్తారు.**

వెండి విలువను లెక్కించేటప్పుడు ఆభరణాల్లోని రాళ్లు, ఇతర లోహాలను మినహాయించి.. కేవలం లోహం విలువను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. ఇందుకోసం ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ధరలను ప్రామాణికంగా తీసుకుంటారు.

### కస్టమర్లకు భారీ ఊరట

ఈ కొత్త పాలసీలో వినియోగదారుల ప్రయోజనాలకే పెద్దపీట వేశారు. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత తాకట్టు పెట్టిన ఆభరణాలను 7 పని దినాలలోపు కస్టమర్‌కు తిరిగి ఇచ్చేయాలి. భారీ పరిహారం: ఒకవేళ బ్యాంక్ లేదా ఫైనాన్స్ సంస్థ తరపున పొరపాటు జరిగి ఆభరణాల వాపస్ ఆలస్యమైతే, సదరు సంస్థ కస్టమర్‌కు రోజుకు రూ. 5,000 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బూస్ట్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వెండి వస్తువులను ఎక్కువగా కలిగి ఉంటారు. ఇప్పటివరకు వారు వెండిని తాకట్టు పెట్టాలంటే వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలు కట్టేవారు. ఇప్పుడు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు లభించనుండటంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుంది బంగారంతో పోలిస్తే వెండి నిల్వలు సామాన్యుల దగ్గర అధికంగా ఉంటాయి. తాజా నిర్ణయంతో వెండి కూడా లిక్విడ్ అసెట్‌గా మారనుంది. మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సామాన్యులకు ఇది అతిపెద్ద ఊరటనిచ్చే అంశం.

# విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా?




ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోల ప్రవర్తన.. వారి కెరియర్ పై పడుతోంది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వీరి సినిమాల సంగతి పక్కన పెడితే.. నిజజీవితంలో వీరు చేస్తున్న పనులు ప్రజలలో వ్యతిరేకతను కలిగిస్తున్నాయి. ఈ క్రమంలోనే గత ఏడాది అభిమానిని హత్య చేసిన కేసులో హీరో దర్శన్ ఇటు ప్రజలు అటు ప్రేక్షకుల నుంచి ఏ రేంజ్ లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఆయన సినిమా విడుదలవగా ఆ సినిమాను థియేటర్లలో ఫ్లాప్ చేసి ఆయనపై ఉన్న వ్యతిరేకతను నిరూపించారు. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! అయితే ఇప్పుడు అలాంటి ఒక హీరో సినిమా థియేటర్లలోకి రాబోతోంది..ఆయన చేసిన పనికి ఇప్పటికే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అలాంటి ఆయన సినిమాను థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక 10 మంది దుండగులు ఒక మలయాళ హీరోయిన్ పై లైంగిక దాడి చేసిన విషయం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ దాడిని ఈరోజు దిలీప్ ప్లాన్ చేశారు అని అప్పట్లో కేసు కూడా ఫైల్ చేశారు. అంతేకాదు మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన దిలీప్ బెయిల్ మీద బయటకు వచ్చారు. కానీ దాదాపు 8 ఏళ్ల పాటు ఈ కేసు విచారణ జరిగింది. అయితే ఇటీవల ఎర్నాకులం ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు.. దిలీపే ఈ దుర్ఘటనను ప్లాన్ చేశాడు అనడానికి సరైన ఆధారాలు లేవు అని నిర్దోషిగా భావిస్తూ క్లీన్ చిట్ ఇచ్చింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? అలాగే మరో ముగ్గురిని కూడా నిర్దోషులుగా భావించిన కోర్టు వారిని విడుదల చేసింది..ఇక మిగిలిన ఆరుగురికి 20 సంవత్సరాల కారాగార కఠిన శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఇకపోతే కోర్టు దిలీప్ ని నిర్దోషిగా విడుదల చేసినప్పటికీ.. ప్రజలు మాత్రం ఈయనను నిర్దోషిగా భావించడం లేదు. దీనికి తోడు పలువురు సెలబ్రిటీలు, దిలీప్ మాజీ భార్య మంజు, అలాగే కొంతమంది హీరోలు కూడా కోర్టు తీర్పు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.. దీనికి తోడు ఇటీవల కేరళ ఆర్టీసీ బస్సులో దిలీప్ సినిమాలలో ఒక సినిమాను ప్రదర్శించగా.. మహిళలు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్ చేసేదేమీ లేక సినిమా మార్చేశారు వీళ్లు మనుషులా లేక జంతువులా? అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగెటివిటీ పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో ఈయన నటిస్తున్న సినిమా ఇప్పుడు థియేటర్లలోకి వస్తుండగా.. అసలు ఈ సినిమాను ఆడియన్స్ చూస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఈ సినిమాలో కొంతమంది బడా హీరోలు నటిస్తుండడంతో దిలీప్ కారణంగా ఆ హీరోలపై కూడా ప్రజలలో వ్యతిరేకత ఏర్పడింది. ఏది ఏమైనా ఈ సినిమాను అసలు ప్రేక్షకులు ఆదరిస్తారా? ఈ సినిమాను సక్సెస్ చేస్తారా అని అనుమానాలను నెటిజెన్స్ వ్యక్తపరుస్తున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

**అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగెటివిటీ పెరిగిపోయింది.**

# రెండో పెళ్లి తర్వాత కొత్త ప్లాన్స్ వేసుకున్న సమంత..!

తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.




గత కొద్ది సంవత్సరాలుగా సమంత ఆరోగ్య పరంగా.. పర్సనల్ లైఫ్ పరంగా సమస్యలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. మరో పక్క దర్శకుడు రాజ్‌తో ప్రేమలో ఉన్నట్టు ఎన్నో వార్తలు వచ్చాయి. ఇక వాటన్నిటికీ నిజం చేస్తూ.. సమంత ఈ నెల మొదట్లో అతన్ని పెళ్లి చేసుకుంది. ఈ క్రమంలో పెళ్లి తర్వాత.. సమంత రూత్ ప్రభు 2026 సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో.. ప్రశాంతమైన మనసుతో ఆహ్వానించడానికి సిద్ధమయ్యారు అని తెలుస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ పోస్ట్‌లో ఆమె 2026కి పెట్టుకున్న లక్ష్యాలు చాలా సింపుల్‌గా.. మోటివేషనల్‌గా.. ఉండటంతో.. చాలామందికి ప్రేరణగా మారాయి. మెగా కొణిదెల ప్రొడక్షన్స్ ఏమైంది..? పెళ్లయిన తర్వాత సమంత జీవితాన్ని కొంచెం నెమ్మదిగా.. ఆలోచించి జీవించాలని అనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు విజయాల వెంట పరుగులు తీయడం కంటే.. తనకు నిజంగా అవసరమైన విషయాలపై దృష్టి పెట్టాలని ఆమె నిర్ణయించుకున్నారు. 2026 కోసం ఆమె పెట్టుకున్న లక్ష్యాలు ఏమిటంటే.. దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండటం.. రోజూ వ్యాయామం చేయడం.. పక్కన వారితో కృతజ్ఞతతో జీవించడం.. మంచి సంబంధాలు పెట్టుకోవడం.. సమాజానికి ఏదో ఒక రూపంలో తిరిగి ఇవ్వడం.. తన అంతర్గత భావనను నమ్మడం.. స్థిరమైన పని.. స్థిరమైన అభివృద్ధి పొందడం. ఇవే లక్ష్యాలుగా పేర్కొంది సమంత. కామెడీ సీక్వెల్స్‌కి 2025 బిగ్ షాక్! ఈ లక్ష్యాలు చూస్తే.. సమంత కేవలం నటి గానే కాకుండా.. ఒక వ్యక్తిగా కూడా ఎదగాలని కోరుకుంటూ ఉందని అర్థమవుతుంది. పేరు, డబ్బు, హడావుడి కంటే మనశ్శాంతి సమతుల్యత ముఖ్యమని ఆమె నమ్ముతున్నట్లు ఈ పోస్టులో పక్కా చెబుతోంది. ఈ పోస్ట్‌తో పాటు ఆమె ప్రశాంతంగా నవ్వుతూ ఉన్న ఒక సాదా ఫోటోను కూడా షేర్ చేశారు. ఆ ఫోటో ఆమె మాటలకు అచ్చంగా సరిపోతుందని.. అభిమానులు కామెంట్లు కూడా పెడుతున్నారు. ఇక ఈ మధ్యనే కోయంబత్తూరులోని ఇషా యోగా సెంటర్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య చాలా సింపుల్‌గా ఆమె పెళ్లి జరిగింది. తర్వాత సోషల్ మీడియాలో కేవలం తేదీతో పెళ్లి ఫోటోలను షేర్ చేసింది. పెళ్లి తర్వాత ముంబైలో.. మొదటిసారి ఈ జంట.. ఫోటోగ్రాఫర్లకు నవ్వుతూ థాంక్స్ చెప్పిన.. ఫోటోలు వైరల్ అయ్యాయి. సినిమాల విషయానికి వస్తే సమంత

# భారతదేశంలో అత్యంత ధనికురాలైన నటి?



బాలీవుడ్‌తో పాటు తెలుగు, తమిళ పరిశ్రమల్లోను జూహీ చావ్లా సుపరిచితురాలు. అక్కినేని నాగార్జున సరసన విక్కీ దాదా చిత్రంలో జూహీ నటించారు. హిందీ చిత్రసీమలో పలు బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించిన జూహీ నిర్మాతగా పలు సినిమాలను కూడా నిర్మించారు. అలాగే ఐపీఎల్ లోను జూహీ పెట్టుబడులు ఎల్లప్పుడూ చర్చనీయాంశంగా ఉన్నాయి. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుపై షారూఖ్‌తో కలిసి జూహీ పెట్టుబడులను పెట్టారు. ఈ పెట్టుబడులు జూహీ చావ్లా, ఆమె భర్త జే మెహతాలను రిచెస్ట్ ఇండియన్ సెలబ్రిటీలుగా మార్చాయి. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! హురూన్ ఇండియా సర్వే ప్రకారం.. జూహీ చావ్లా ఆస్తుల విలువ రూ.7,790 కోట్లు. భర్త ఆస్తులతో కలిపి నికర ఆస్తుల విలువ ఇది. అయితే 2024 నాటికి ఈ ఆస్తుల విలువ కేవలం రూ.4600 కోట్లు. 2025 హురూన్ లిస్ట్ ప్రకారం.. ఒక్క ఏడాదిలోనే రూ.3,190కోట్ల సంపదల్ని ఈ జంట అదనంగా జోడించారు. అయితే దీనివెనక జూహీ, ఆమె భర్త వ్యాపార నైపుణ్యం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. సీనియర్ నటి జూహీ చావ్లా దేశంలోనే అత్యంత సంపన్న నటిగా ఏళ్లతరబడి తన స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. ఆమె భర్త, పారిశ్రామికవేత్త జే మెహతా విజయవంతమైన బిజినెస్ మేన్ గా రాణిస్తున్నారు. రకరకాల వ్యాపారాల నుండి ఈ జంట భారీగా ఆర్జిస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీకి షారూఖ్ తో మెహతా సహయజమాని. ఖాన్ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ తోను జూహీ అనుబంధం కలిగి ఉన్నారు. జూహీ చావ్లా- జే మెహతా జంట రియల్ ఎస్టేట్ రంగంలోను సుప్రసిద్ధులు. జూహీ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. గత 15ఏళ్లలో అసలు సినిమాలే లేవ్. కానీ తన భర్త తో కలిసి లాభసాటి వ్యాపారాల్లో జూహీ తలమునకలుగా ఉన్నారు. దానికి తగ్గట్టే తన ఆదాయం పదింతలు పెరుగుతోంది. రియల్ ఎస్టేట్, ఐపీఎల్ సహా పలు రంగాల్లో పెట్టుబడులు అత్యంత లాభసాటిగా మారడంతో ఆస్తులు అమాంతం పెరుగుతున్నాయని కథనాలొస్తున్నాయి.

**ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.**


హైదరాబాద్ లులు మాల్‌లో జరిగిన 'ది రాజా సాబ్' సాంగ్ లాంచ్ ఈవెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఒకపక్క ప్రభాస్ సినిమా నుంచి వచ్చిన 'సహానా సహానా' మెలోడీ సాంగ్, నిర్మాత ఇచ్చిన క్రేజీ అప్డేట్స్ తో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. మాల్ మొత్తం ప్రభాస్ నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఆ క్రౌడ్ ని, అక్కడి వైబ్ ని చూస్తే సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్ లో ఉందో క్లియర్ గా అర్థమైంది. ఇక్కడి వరకు అంతా సూపర్. కానీ ఈవెంట్ అయిపోయాక చివర్లో జరిగిన ఒక సీన్ మాత్రం షాక్ కు గురి చేస్తోంది. ఈవెంట్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన హీరోయిన్ నిధి అగర్వాల్ కు ఊహించని షాక్ తగిలింది. ప్రోగ్రామ్ అయిపోయాక ఆమె బయటకు వెళ్తుంటే జనం ఒక్కసారిగా మీద పడ్డారు. అప్పటి వరకు సైలెంట్ గా ఉన్న క్రౌడ్.. ఆమెను చూడగానే కంట్రోల్ తప్పింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? సెల్ఫీల కోసం, ఆమెను చూడడం కోసం ఎగబడ్డారు. ఆ తోపులాటలో ఆమె నడవలేక ఇబ్బంది పడటం వీడియోల్లో క్లియర్ గా కనిపిస్తోంది. ఇక కారు ఎక్కాక కూడా జనం వదల్లేదు. అద్దాల మీద పడిపోవడం, కారును చుట్టుముట్టడం చూస్తుంటేనే హారర్ సీన్ ని తలపించింది. ఒక పబ్లిక్ ప్లేస్ లో ఒక స్టార్ హీరోయిన్ కు సేఫ్టీ లేకుండా పోవడం అంటే మామూలు విషయం కాదు. ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. ఆ వీడియోలు చూసి "వీళ్లు మనుషులా లేక జంతువులా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. నెటిజన్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ టైమ్ లో నిధి అగర్వాల్ ఎంతగా భయపడిపోయి ఉంటారో, ఎంత మెంటల్ స్ట్రెస్ ఫీల్ అయ్యి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. కెమెరా ముందు నవ్వుతూ కనిపించినా, ఇలాంటి చేదు అనుభవాలు వాళ్లను చాలా డిస్టర్బ్ చేస్తాయని నెటిజన్లు అంటున్నారు. స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..! మరికొందరు మరో విధంగా స్పందిస్తున్నారు. ఇక్కడ ఫస్ట్ బ్లేమ్ చేయాల్సింది ఈవెంట్ ఆర్గనైజర్స్ నే. ప్రభాస్ సినిమా ఈవెంట్ జనం ఏ రేంజ్ లో వస్తారో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తాడు. మరి దానికి తగ్గ సెక్యూరిటీ ఏది? మాల్ లాంటి ఓపెన్ ప్లేస్ లో ఈవెంట్ ప్లాన్ చేసినప్పుడు పక్కా ప్లానింగ్ ఉండాలి కదా. కేవలం హైప్ కోసం క్రౌడ్ ని పోగేసి, వచ్చిన గెస్ట్ లకు రక్షణ ఇవ్వలేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. బౌన్సర్లు కూడా ఆ జనప్రవాహాన్ని ఆపలేక చాలా కష్టపడ్డారు. నిధి అగర్వాల్ చుట్టూ కనీసం ఒక సేఫ్టీ సర్కిల్ కూడా మెయింటైన్ చేయలేకపోయారు. సెలబ్రిటీలను పిలిచాక వాళ్ళను సేఫ్ గా పంపించాల్సిన బాధ్యత పూర్తిగా మేనేజ్మెంట్ దే. ఇక్కడ వాళ్లు ఘోరంగా ఫెయిల్ అయ్యారని మరికొందరు అంటున్నారు. అయితే ఫ్యాన్స్ బిహేవియర్. అభిమానం ఉండొచ్చు, కానీ అది అవతలి వాళ్లకు నరకం చూపించేలా ఉండకూడదనే కామెంట్స్ కూడా వస్తున్నాయి.


## వీళ్లు మనుషులా లేక జంతువులా?





# స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..!






రెబల్ స్టార్ ప్రభాస్ స్పిరిట్ సెట్స్ మీద ఉంది. సందీప్ వంగ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ రీసెంట్ గా పూర్తైంది. ఐతే సందీప్ వంగ న్యూ ఇయర్ కోసం షూటింగ్ గ్యాప్ ఇద్దామని ముందు అనుకున్నారట. కానీ ప్రభాస్ లుక్ తో పాటు సినిమాలో విలన్ గా నటిస్తున్న వివేక్ ఓబెరాయ్ లుక్ కూడా రివీల్ అవుతుందని ఆ లుక్ తోనే కొన్ని ఇంపార్టెంట్ సీన్స్ షూట్ చేస్తున్నారట. అందుకే న్యూ ఇయర్ కి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయాలని ఫిక్స్ అయ్యారట. వీళ్లు మనుషులా లేక జంతువులా? సంక్రాంతి కానుకగా రాజా సాబ్.. స్పిరిట్ షూటింగ్ లో పాల్గొనడానికి ప్రభాస్ అంతా రెడీనే కానీ జనవరిలో సంక్రాంతి కానుకగా రాజా సాబ్ రిలీజ్ అవుతుంది. ఆ సినిమా ప్రమోషన్స్ కి ప్రభాస్ టైం ఇవ్వాల్సి ఉంది. డిసెంబర్ లోనే ప్రభాస్ తన డేట్స్ మొత్తం రాజా సాబ్ ప్రమోషన్స్ కి ఇచ్చేశాడని టాక్. ఈ టైం లో సందీప్ వచ్చి స్పిరిట్ షూటింగ్ చేస్తానంటే కష్టమవుతుంది. స్పిరిట్ కోసం ప్రభాస్ అడ్జెస్ట్ మెంట్ చేస్తున్నాడట. ఓ పక్క స్పిరిట్ షూట్ తో పాటు రాజా సాబ్ ప్రమోషన్స్ కి టైం ఇచ్చేలా అడ్జెస్ట్మెంట్స్ చూస్తున్నారని తెలుస్తుంది. రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా.. ప్రభాస్ రాజా సాబ్ సినిమా విషయంలో రెబల్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఐతే స్పిరిట్ సినిమా కోసం రెబల్ ఫ్యాన్స్ చాలా ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే యానిమల్ డైరెక్టర్ ప్రభాస్ తో ఎలాంటి సినిమా చేస్తాడా అన్న ఇంట్రెస్ట్ ఉంటుంది. స్పిరిట్ లో ప్రభాస్ ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తుంది. సో డిసెంబర్ ఎండింగ్ లో ప్రభాస్ స్పిరిట్ షూటింగ్ తో పాటు.. రాజా సాబ్ ప్రమోషన్స్ ని కూడా ప్లాన్ చేస్తున్నారన్నమాట. సో రెండు సినిమాలకు తన రెస్పాన్సిబిలిటీస్ చూస్తున్నాడు ప్రభాస్. ఇక ప్రభాస్ లైన్ లో ఉన్న సినిమాల గురించి చూస్తే నెక్ట్స్ ఇయర్ రాజా సాబ్, ఫౌజీ రిలీజ్ ప్లాన్ ఉండగా స్పిరిట్ ని 2027 రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే నెక్ట్స్ ఇయర్ ఎలాగైనా కల్కి 2ని సెట్స్ మీదకు తీసుకెళ్లేలా మేకర్స్ రెడీ అవుతున్నారు. ప్రభాస్ డేట్స్ ఇస్తే కల్కి 2 పూర్తి చేసి 2028 రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఈమధ్యలోనే సలార్ 2 కూడా ప్రభాస్ చేయాల్సి ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com